జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన


6-2-29/3/12, 3వ అంతస్తు,

దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 5 సంచిక 43 | హైదరాబాద్, డిసెంబరు 03 శుక్రవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

## గురుకుల పాఠశాలలో 27 మంది విద్యార్థులకు కరోనా

సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు మండలం ఇంద్రేశం లోని జ్యోతిబాఫూలే గురుకుల విద్యాలయంలో కరోనా కలకలం సృష్టించింది. 300 మంది విద్యార్థులకు కొవిడ్ పరీక్షలు చేయగా.. ఇందులో 27 మందికి పాజిటివ్‌గా తేలినట్లు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. దీంతో విద్యార్థులందరి నీ ఐసోలేషన్‌లో ఉంచారు. పాఠశాలలో మొత్తం 900 మంది విద్యార్థులు ఉన్నారు. మిగతా విద్యార్థులందరికీ శుక్రవారం కొవిడ్ పరీక్షలు నిర్వహించను న్నట్లు జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి తెలిపారు.

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి: కేసీఆర్



వనపర్తి,డిసెంబర్ 2, ప్రజాపాలన ప్రతినిధి: ప్రత్యామ్నాయ పంటల మీద దృష్టి సారించాలని రైతులకు సీఎం కేసీఆర్ సూచించారు. జిల్లాలోని పెబ్బేరు మండలంలో వివిధ రకాల పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతులు వరికి ప్రత్యామ్నాయంగా మార్కెట్లో డిమాండ్ ఉన్న వేరుశనగ, పత్తి, మినుములు, పెసర్లు, శనగలు వంటి పంటల సాగు ద్వారా పంట మార్పిడి విధానాన్ని ఎంచుకోవాలన్నారు. వరి వంటి ఒకే తరహా పంట వేసి ఇబ్బంది పడే కంటే ఇతర పంటల సాగు మీద కూడా దృష్టి కేంద్రీకరించాలని సీఎం పేర్కొన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగును ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని సీఎం ఆదేశించారు. గురువారం జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఆయన పర్యటించారు. అనంతరం హైదరాబాద్ వెళుతూ ఆకస్మికంగా మార్గమధ్యంలో వనపర్తి జిల్లాలోని పెబ్బేరు మండలం రంగాపూర్, కొత్తకోట మండలం విలియం కొండ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులు సాగు చేసిన మినుము, వేరుశనగ పంటలను పరిశీలించారు. మొదట రంగాపూర్ దగ్గర ఆగిన కేసీఆర్ రోడ్డు నుండి లోపలికి నడుచుకుంటూ వెళ్లారు. అక్కడి మహేశ్వర్ రెడ్డి అనే రైతు సాగు చేస్తున్న మినుము పంటను, రాములు అనే మరో రైతు సాగు చేస్తున్న వేరుశనగ పంటను పరిశీలించారు. మినుములు, వేరుశనగ దిగుబడి ఎంత వస్తుంది? మార్కెట్లో ధర ఎంత ఉంది? ఎన్ని తడులు నీళ్లు పెట్టాలి? అని రైతులను వివరాలు అడిగారు. మినుములు ఎకరానికి 8 నుండి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుందనీ, ఎంఎస్పీ ధర క్వింటాల్ కు రూ. 6300 ఉండగా, మార్కెట్ లో ధర రూ. 8 వేలకు పైనే ఉందని రైతులు వివరించారు. వేరుశనగ 10 నుంచి (మిగతా 2లో..)



## కొనుగోలు కేంద్రంలో రైతు మృతి

సిద్దిపేట: జిల్లాలోమరో విషాదం నెలకొంది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతు మరణించాడు. నంగునూరు మండలం బద్దిపడగ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో వడ్లూరి రాములు (45) అనే కౌలు రైతు గుండె పోటుతో మృతి చెందాడు. 10 రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని రైతు తీసుకొచ్చాడు. రైతు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.




## భారత్‌లోకి ఒమిక్రాన్..!

**బెంగళూరులో రెండు కేసులు నమోదు.. ధ్రువీకరించిన కేంద్రం..**


ఢిల్లీ, డిసెంబరు 02 ప్రజాపాలన ప్రతినిధి: ఏదైతే జరగకూడదని అనుకుంటున్నామో ఏకంగా అదే జరిగింది. ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న ఒమిక్రాన్ వైరస్ భారత్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. దక్షిణాఫ్రికా నుంచి బెంగళూరుకు వచ్చిన ఇద్దరిలో ఒమిక్రాన్ వేరియెంట్ ట్రేస్ అయినట్లు జీనోమ్ స్వీక్వెనింగ్ పరీక్షలో వెల్లడైంది. కేంద్ర ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్ ఈ బాంబులాంటి వార్త పేల్చారు. ఒమిక్రాన్ బారినపడ్డవారిలో ఒకరు 66 ఏళ్ల పురుషుడు, మరొకరు కూడా 46 ఏళ్ల పురుషుడు. ఒమిక్రాన్ నిర్ధారణ కావడంతో వీరిద్దరిని క్వారంటైన్‌కు తరలించామని ఆయన చెప్పారు. దీంతో ఈ వేరియెంట్ మనదేశంలో మరింత ప్రబలే ప్రమాదం ఉందని.. ప్రజలు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలను పాటించాలంటూ హెచ్చరికలు జారీ చేశారు.ఇదిలా ఉంటే.. కరోనా డెల్టా వేరియంట్ కంటే ఒమిక్రాన్ వేరియంట్ 5 రెట్లు ఎక్కువ ప్రమాదకరమని.. ఇది వేగంగా వ్యాప్తి చెందుతుందని భయపడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)ను ఉటంకిస్తూ ఆరోగ్య మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ లవ్ అగర్వాల్ తెలిపారు. ఈ వైరస్ 29 దేశాలకు విస్తరించిందని చెప్పారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని ఆందోళన వైవిధ్యాల విభాగంలో ఉంచింది. గత నెల రోజులుగా దేశంలో కొత్త కరోనా కేసులు తగ్గుముఖం పట్టాయని మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి లవ్ అగర్వాల్ తెలిపారు. (మిగతా 2లో..)

## నేను నలుపే.. కానీ నా ఆలోచనలు తెలుపు: సీఎం



న్యూఢిల్లీ: 200 ఏళ్ల తెల్ల వారి పాలనలో మగ్గిన ఫలితమో.. లేక పాశ్చత్య సంస్కృతి మీద మోజో తెలీదు కానీ మన వారికి తెల్లని శరీర ఛాయ అంటే మహా మోజు. నల్లగా ఉన్న వారిని అంటరాని వారిగా చూస్తారు. శాస్త్ర సాంకేతికపరంగా ఎంత ఎదిగినా.. సంస్కారం పరంగా మరింత దిగజారిపోతున్నాం. ఇక నల్లని శరీర ఛాయ ఉన్న వారు ఎదుర్కొనే అవమానాల గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వీరిలో సామాన్యుల నుంచి సెలబ్రిటీలు కూడా ఉన్నారు. తాజాగా ఈ జాబితాలోకి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేరారు. పంజాబ్ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్నీ ఆమ్ ఆద్మీ పార్టీని ఉద్దేశించి.. నల్ల ఆంగ్లేయులు అని సంబోధించాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ప్రస్తుతం ఇరు రాష్ట్రాల సీఎంల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.వచ్చే ఏడాది పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. బరిలో దిగేందుకు ఆప్ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఇరు రాష్ట్రాల సీఎంల మధ్య రాజకీయ ఆరోపణలు చేసుకుంటున్నాయి. దానిలో భాగంగా పంజాబ్ సీఎం చరణ్‌జిత్ సింగ్ చన్నీ బుధవారం ప్రసంగిస్తూ.. "కేజ్రీవాల్ చర్మం రంగు నలుపు. కానీ ఆయన తన ఆలోచనలు న్యాయపరమైనవని చెప్పడానికి తెగ ప్రయత్నిస్తున్నారు. 2022లో గెలవడానికి నల్ల ఆంగ్లేయులు తెగ ప్రయత్నిస్తున్నారు" అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. చన్నీ వ్యాఖ్యలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. "నేను నలపు కావొచ్చు. కాని నా ఆలోచనలు మాత్రం తెలుపు.. అంటే స్వచ్ఛంగా ఉంటాయి" అని తెలిపారు. తిరంగ యాత్రలో భాగంగా పఠాన్‌కోటలో పర్యటిస్తున్న కేజ్రీవాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "నేను వారికి (కాంగ్రెస్) ఒక విషయం సూటిగా చెప్పాలనుకుంటున్నాను. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాధారణ దుస్తులు ధరించి, నల్లగా ఉన్న వ్యక్తి అన్ని హామీలను నెరవేరుస్తాడని తెలుపుతున్నాను. నేను తప్పుడు ప్రకటనలు, తప్పుడు వాగ్దానాలు చేయను" అని తెలిపారు.

## అదానీని కలిసిన మమత.. కాంగ్రెస్ విమర్శలు




న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని అపర కుబేదరుడు గౌతమ్ అదానీ కలుసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆమెను భారతీయ జనతా పార్టీ బీ–టీం అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. బీజేపీ, టీఎంసీ విధానాలు ఒకటేనని, కార్పొరేటర్లకు ప్రజా సొమ్మును దోచి పెట్టడమే వారి లక్ష్యమని విమర్శలు గుప్పిస్తున్నారు. 'యూపీఏ లేనే లేదు' అంటూ కాంగ్రెస్‌ను పక్కన పెట్టేసి దేశంలోని స్థానిక పార్టీలతో బీజేపీ వ్యతిరేక కూటమి ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్న మమతపై కాంగ్రెస్ చాలా గుర్రుగా ఉంది. ఈ సందర్భంలో ఆమెను అదానీ కలవడం కాంగ్రెస్ కార్యకర్తలకు అభ్యంతరంగా మారింది. 2022, ఏప్రిల్‌లో బెంగాల్‌లో 'బెంగాల్ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ (బీజీబీఎస్) నిర్వహించనున్నారు. ఆ కార్యక్రమం గురించి గురువారం కోల్‌కతాలో సీఎం మమతా బెనర్జీని కలిసి మాట్లాడినట్లు గౌతమ్ అదానీ తన ట్విట్టర్ ఖాతా ద్వారా వెల్లడించారు. (మిగతా 2లో..)

## కాంగ్రెస్ లో కనిపించని ఐక్యతా రాగాలు

(వివరాలు 2లో..)

## పార్లమెంట్‌లో వ్యూహం మార్చిన ప్రతిపక్షాలు!




న్యూఢిల్లీ : పార్లమెంటులో అనుసరించవలసిన వ్యూహాన్ని ప్రతిపక్షాలు మార్చుకున్నాయి. 12 మంది ప్రతిపక్ష రాజ్యసభ సభ్యుల సస్పెన్షన్‌పై నిరసన వ్యక్తం చేస్తూనే, సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగించరాదని, ప్రధాన సమస్యలపై చర్చ కోసం పట్టుబట్టాలని నిర్ణయించాయి. విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా తెలిపిన వివరాల ప్రకారం, 12 మంది రాజ్యసభ సభ్యుల సస్పెన్షన్‌పై నిరసనను కొనసాగిస్తూనే, ప్రధాన సమస్యలపై చర్చ కోసం పట్టుబట్టాలని ప్రతిపక్ష నేతలు నిర్ణయించారు. కోవిడ్–19 మహమ్మారి, సాగు చట్టాలపై నిరసన కార్యక్రమాల్లో పాల్గొని, ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం, చైనాతో సంఘర్షణ, ధరల పెరుగుదల, వరదలు వంటి సమస్యలపై చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వం సభలో ప్రతిపాదించే బిల్లులపై తమ అభిప్రాయాలను తెలియజేయాలని కూడా నిర్ణయించారు. ప్రభుత్వానికి కాస్త వెసులుబాటు కల్పించాలని, ముఖ్యమైన బిల్లులకు ఆమోదం పొందడానికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు ఓ సీనియర్ ప్రతిపక్ష నేత చెప్పారు. సస్పెండయిన రాజ్యసభ సభ్యులతో కలిసి గాంధీ విగ్రహం వద్ద నిరసనలో పాల్గొనాలని కాంగ్రెస్ కూడా నిర్ణయించిందన్నారు. ఇదిలావుండగా సస్పెండయిన రాజ్యసభ సభ్యులను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కలిసి, సంఘీభావం ప్రకటించారు. వీరు పార్లమెంటు శీతాకాల సమావేశాలు ముగిసే వరకు తమను రాజ్యసభ నుంచి సస్పెండ్ చేయడానికి వ్యతిరేకంగా ధర్నా చేస్తున్నారు.

## తెలంగాణకు తప్పిన 'జవాద్' ముప్పు



హైదరాబాద్ : రాష్ట్రానికి జవాద్ తుఫాను ముప్పు తప్పింది. జవాద్ తుఫాన్ ఉత్తారాంధ్ర, దక్షిణ ఒడిశా, పశ్చిమబెంగాల్ వైపు వెళ్లే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం లేదని స్పష్టం చేశారు. తుఫాను కారణంగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు కాస్త పెరుగుతాయని పేర్కొన్నారు. ఆకాశం మేఘావృతమై ఉంటుందని చెప్పారు. ఉత్తర ఈశాన్య దిశగా జవాద్ తుఫాన్ వెళ్లనుందని, థాయిలాండ్ పరిసర ప్రాంతాల్లో రెండు రోజుల కిందట ఏర్పడిన అల్పపీడనం గురువారం ఉదయం 5.30 గంటల ప్రాంతంలో తీవ్ర అల్పపీడనంగా మారి ఆగ్నేయ బంగాళాఖాతం పక్కనే ఉన్న అండమాన్ సముద్ర పరిసర ప్రాంతాల్లో కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అల్పపీడనానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం మధ్యస్థ ట్రోపోస్ఫియర్ స్థాయి వరకు వ్యాపించి ఉందని పేర్కొన్నది.తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయువ్యదిశగా కదిలి శుక్రవారం ఉదయంలోగా అండమాన్ సముద్ర పరిసర ప్రాంతాల్లో వాయుగుండంగా (మిగతా 2లో..)


అంబేడ్కర్ టీవీ @ మాస్టర్ కీ టీవీ



గౌతమబుద్ధుడు, జ్యోతిరావుపూలే, డా.బి.ఆర్. అంబేడ్కర్ వారి ఫోటలను టీవీ స్క్రీన్ పై 24/7చూపిస్తూ,

బహుజన భావజాలాన్ని, వార్తలను, భారత దేశంలో ప్రసారం చేస్తున్న ఏకైక ఛానల్స్, మాస్టర్ కీ టీవీ,(అంబేడ్కర్ టీవి ఛానల్స్ )

చేయి చేయి కలుపుదాం బహుజన భావజాలాన్ని విస్తరిద్దాం.. బహుజన రాజ్యాధికారాన్ని సాధిద్దాం..!

డా.కె శివ భాగ్యారావు బహుజన్ IRS-vrs

మాస్టర్ కీ టీవీ ఛానల్ చైర్మన్

## నవంబర్ లో ఆటో కంపెనీల నష్టాలు

ముంబై, డిసెంబర్ 2, :ఆటోమొబైల్ కంపెనీలు నవంబర్ సేల్స్ గణాంకాలను విడుదల చేయడం ప్రారంభించాయి. ఎస్కార్ట్స్ ట్రాక్టర్, బజాజ్ ఆటో, అశోక్ లేలాండ్, టీవీఎస్ మోటార్స్, టాటా మోటార్స్ వంటి అన్ని కంపెనీలు నెలవారీ విక్రయాల ఆధారంగా నవంబర్‌లో నష్టాలను చవిచూశాయి. అయితే దేశంలోనే అతిపెద్ద కార్ల కంపెనీ మారుతీ అమ్మకాలను పెంచుకుంది. ఎస్కార్ట్ ట్రాక్టర్ నెలవారీ అమ్మకాలు 47.3% పడిపోయాయి. అదే సమయంలో, ఈ కాలంలో బజాజ్ ఆటో 13.7% నష్టపోయింది. ఈ కంపెనీల అమ్మకాల గణాంకాలను ఒక్కొక్కటిగా చూద్దాం?చిప్ కొరత ఉన్నప్పటికీ , మారుతి సుజుకి విక్రయాలు పెరిగాయి. భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ నవంబర్‌లో నెలవారీ ప్రాతిపదికన 0.61% వృద్ధిని నమోదు చేసి 1,39,184 యూనిట్లకు చేరుకుంది. ఎలక్ట్రానిక్ చిప్‌ల కొరత తమ ఉత్పత్తిని ప్రభావితం చేస్తోందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. కంపెనీ ఎగుమతులు నెలవారీ ప్రాతిపదికన 0.33% పెరిగి 21,393 యూనిట్లకు చేరుకున్నాయి. మినీ, కాంపాక్ట్ వాహనాల సెగ్మెంట్ అమ్మకాలు 5.6% పెరిగి 74,492 యూనిట్లకు చేరుకున్నాయి. అయితే యుటిలిటీ వాహనాల విక్రయాలు 9.25% తగ్గి 24,574 యూనిట్లకు చేరాయి.టాటా మోటార్స్ లిమిటెడ్ ప్యాసింజర్ వెహికల్ డివిజన్ నవంబర్‌లో 29,778 యూనిట్లను విక్రయించింది. గత నెలతో పోలిస్తే 12.22% తగ్గింది. నెలవారీ విక్రయాల ప్రాతిపదికన, టాటా మోటార్స్ మొత్తం దేశీయ విక్రయాలు 12.18% తగ్గి 58,073 యూనిట్లకు చేరుకున్నాయి. మొత్తం దేశీయ వాణిజ్య వాహనాల విక్రయాలు 4.43% తగ్గి 32,245 యూనిట్లకు చేరుకున్నాయి. వాణిజ్య వాహనాల ఎగుమతులు 61.3% పెరిగి 3,950 యూనిట్లకు చేరుకున్నాయి.ఒక ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం, అశోక్ లేలాండ్ లిమిటెడ్ అమ్మకాలు గత నెలతో పోలిస్తే 5.4% పడిపోయి నవంబర్‌లో 10,480 యూనిట్లకు చేరుకుంది. దేశీయ విక్రయాలు గత నెలలో 10,0043 యూనిట్ల నుంచి 9,364 యూనిట్లకు పడిపోయాయి. దేశీయ మధ్యస్థ, భారీ వాణిజ్య వాహనాల విక్రయాలు 11.2% క్షీణించి 4,661 యూనిట్లకు చేరుకున్నాయి.ఎూ మోటార్ కంపెనీ మొత్తం అమ్మకాలు గత నెలతో పోలిస్తే 23.19% తగ్గి నవంబర్‌లో 2.72 లక్షల యూనిట్లకు పడిపోయాయి. ఎందుకంటే మొత్తంగా మోటార్‌సైకిళ్లు, స్కూటర్ల అమ్మకాలు క్షీణించాయి. చెన్నైకి చెందిన ద్విచక్ర, త్రిచక్ర వాహనాల తయారీదారులు అక్టోబర్‌లో మొత్తం 3,55,033 యూనిట్లను విక్రయించారు.నెలవారీ విక్రయాల ప్రాతిపదికన, మొత్తం ద్విచక్ర వాహనాల విక్రయాలు గత నెలలో 3,41,513 యూనిట్ల నుంచి 2,57,863 యూనిట్లుగా ఉన్నాయి. దేశీయ ద్విచక్ర వాహనాల విక్రయాలు 32% క్షీణించి 1,75,940 యూనిట్లకు చేరుకున్నాయి. మోటార్‌సైకిల్ విక్రయాలు 18% తగ్గి 1,40,097 యూనిట్లకు చేరుకున్నాయి. స్కూటర్ విక్రయాలు 33.6% క్షీణించి 75,022 యూనిట్లకు చేరుకున్నాయి. త్రీవీలర్ విక్రయాలు కూడా 9.6 శాతం తగ్గి 14,839 యూనిట్లకు చేరుకున్నాయి.ఖరీఫ్ పంటల కోత ఆలస్యం. పోస్ట్-సీజన్ ఛానల్ డీస్టాకింగ్ కారణంగా ఎస్కార్ట్స్ లిమిటెడ్ ట్రాక్టర్ అమ్మకాలు నవంబర్‌లో పడిపోయాయి. ట్రాక్టర్ విక్రయాలు నెలవారీగా 47.3% క్షీణించి 7,116 యూనిట్లకు చేరుకున్నాయని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. కంపెనీ దేశీయ మార్కెట్లో 13,514 యూనిట్లను విక్రయించగా, విదేశీ మార్కెట్‌లో 624 యూనిట్లను విక్రయించింది.బజాజ్ ఆటో లిమిటెడ్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం, నవంబర్‌లో 3,79,276 యూనిట్లను విక్రయించింది. అక్టోబర్‌తో పోలిస్తే 13.7 శాతం తగ్గింది. నెలవారీ విక్రయాల ప్రకారం, దేశీయ ద్విచక్ర వాహనాల విక్రయాలు 27.36% క్షీణించి 1,58,755 యూనిట్లకు చేరుకున్నాయి. అదే సమయంలో ద్విచక్ర వాహనాల ఎగుమతులు 15.54% క్షీణించి 2,20,521 యూనిట్లకు చేరుకున్నాయి. కంపెనీ మొత్తం వాణిజ్య వాహనాల విక్రయాలు 18% క్షీణించి 40,803 యూనిట్లకు చేరుకున్నాయి.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు కుంభం



యాదాద్రి డిసెంబర్ 21 గుండ ప్రజా పాలన ప్రతినిధి మండల కేంద్రంలో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కోళ్ల క్రాంతి కుమార్ కి చెందిన అక్షర మెడికల్ హాల్ నీ ప్రారంభించారు. అనంతరం స్థానిక సర్పంచ్ బోల్లా లలిత శ్రీనివాస్ నూతన గృహంలో చండీ హెూమంలో పాల్గొని అలాగే వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజు, కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య,నాయకులు బత్తిని లింగయ్య, సహదేవ్,కొండూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు తప్పిన 'జవాద్' ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

బలపడే అవకాశం ఉందని తెలిపింది. ఆ తర్వాత 24 గంటల్లో తుఫానుగా మారి శనివారం ఉదయానికి ఉత్తరాంధ్ర- ఒడిశా తీరానికి చేరుకొని, ఉత్తర ఈశాన్య దిశగా వెళ్లే అవకాశం ఉందని పేర్కొన్నది. ఈ తుఫాన్ ఉత్తర ఈశాన్యదిశగా వెళ్లే అవకాశం ఉండడంతో తెలంగాణకు తుఫాన్ ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. కాగా, తూర్పు దిశ గాలుల తెలంగాణ రాష్ట్రంలోకి వీస్తున్నాయని తెలిపింది. దీంతో గురువారం రాత్రి ఉష్ణోగ్రతలు 12.7 నుంచి 19.5 డిగ్రీల సెల్సియస్, పగటి ఉష్ణోగ్రతలు 31.2 నుంచి 34. 5 డిగ్రీల సెల్సియస్ మధ్యనమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ తెలిపింది. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలతో పాటు దక్షిణ ఒడిశాకు జవాద్ ముప్పు పొంచి ఉండడంతో దక్షిణ మధ్య రైల్వే అటువైపు వెళ్లే రైళ్లను 3, 4 తేదీల్లో రద్దు చేసింది.

## అదానీని కలిసిన మమత..

# కాంగ్రెస్ విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

అంతే కాకుండా ఈ ట్వీట్‌లో మమతా బెనర్జీని కలిసినప్పుడు తీసుకున్న ఫొటోను షేర్ చేశారు. ఇప్పటికే మోదీ ప్రభుత్వం అంబానీ, అదానీలకు అనుకూలమనే విమర్శలు పెద్ద ఎత్తున్న నేపథ్యంలో మమతా బెనర్జీపై కూడా అలాంటి విమర్శలే చేస్తోంది కాంగ్రెస్ వర్గం.గతంలో మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యల్ని ప్రస్తావిస్తూ బీజేపీని ప్రశ్నించిన వారిని పాకిస్తానీలు అని నిందించినట్లుగానే మమతాను ప్రశ్నించిన వారిని మావోయిస్టులు అని నిందించడం పరిపాటి అని.. మోదీ, మమత ఇద్దరూ నియంతలేనని, వారికి ప్రశ్నలు నచ్చవని విమర్శిస్తున్నారు. ఇదే విషయమై తెలంగాణ కాంగ్రెస్ నేత సీతక్క కూడా విమర్శించారు. గౌతమ్ అదానీ ట్వీట్‌ని షేర్ చేస్తూ "ఐపాక్ నుంచి అదానీ వరకు మమతా బెనర్జీ ప్రయాణం.. డైరెక్టర్: మోదీ, ప్రొడ్యూసర్: అమిత్ షా" అని రాసుకొచ్చారు.

## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి: కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

15 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందనీ, ఎంఎస్పీ క్వింటాల్ ధర రూ. 5550 ఉండగా, మార్కెట్ లో రూ. 7 వేలకు పైనే ఉందని సీఎం కు వివరించారు. పంటల మార్పిడి వల్ల భూసారం పెరిగి దిగుబడి బాగా వస్తున్నదని తెలిపారు. ఆ తర్వాత కొత్తకోట మండలం విలియం కొండ తండా రోడ్డు వద్ద కళ్ళంలో ఆరబోసిన వరి ధాన్యాన్ని సీఎం పరిశీలించారు. గోకరి వెంకటయ్య అనే రైతు వేరుశనగ పంట దగ్గరికి వెళ్లి పరిశీలించారు. సాగు విధానం, దిగుబడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని వేరుశనగ చెట్లను భూమి నుండి తీసి వేరుశనగ కాయలను స్వయంగా పరిశీలించారు. నీళ్లు, కరెంటు పుష్కలంగా ఉండడంతో పంటల దిగుబడి బాగా పెరిగిందని రైతు వెంకటయ్య సీఎంకు వివరించారు. కేసీఆర్ అకస్మాత్తుగా తమ పంట చేలల్లోకి రావడంతో రైతులు, గిరిజనులు సీఎంతో ఫోటోలు దిగడానికి ఆసక్తి చూపించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగును ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వి. శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్, పట్నం నరేందర్ రెడ్డి, గువ్వల బాలరాజు, హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.



## నర్సరీ లో బ్యాక్ ఫీలింగ్

బోనకల్ , డిసెంబర్ 27 ప్రజా పాలన ప్రతినిధి:బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో నర్సరీ బ్యాక్ ఫీలింగ్ చేసారు .ఎంపీడీఓ గొట్టెపాటి శ్రీదేవి బ్యాగ్ ఫీలింగ్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నోముల వెంకట నరసమ్మ, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, వైస్ సర్పంచ్ తుళ్లూరు కొండల్ రావు, పంచాయతీ సెక్రెటరీ గోపి మరియు మల్టీపర్పస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మొదలైన బిఈడి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

బోనకల్, డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ బీఈడీ 2021 ప్రవేశాల కొరకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని బిఈడి కన్వీనర్ ప్రొఫెసర్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. బిఈడి 2021 ప్రవేశాల కొరకు ఆగస్టు 24న ప్రవేశ పరీక్షలు ముగిసిన విషయం అందరికీ తెలిసిందే, ఈ ప్రవేశ పరీక్షల ఫలితాలు సెప్టెంబర్ 12 విడుదలైనవి. కావున అభ్యర్థులు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఈనెల 1 తేదీ నుండి 8వ తేదీ వరకు ఆన్లైన్లో పొందుపరిచికోవాలని తెలంగాణ బీఈడీ కన్వీనర్ తెలిపారు. స్పోర్ట్స్/క్యాప్/ఎన్.సి.సి/వికలాంగులైన అభ్యర్థులకు ఆన్లైన్ తో సంబంధం లేకుండా ఈనెల 9వ తేదీ నుండి 11 తేదీ వరకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ఉంటుందన్నారు. ఈనెల 18వ తేదీ నుండి ఆన్లైన్లో వెబ్ ఆప్షన్స్ ప్రారంభమవుతాయని తెలిపారు.

## కాంగ్రెస్ లో కనిపించని ఐక్యతా రాగాలు

హైదరాబాద్, డిసెంబర్ 2, :కాంగ్రెస్‌లో అంతే..! ఒకరంటే ఇంకొకరికి గిట్టదు. నువ్వెంత అంటే.. నీకంటే తక్కువ..! నాకేంటి అనుకుంటారు. ఇప్పుడా ఆ సీన్ మారుతుందా? వస్తారని అనుకున్న వాళ్లు డుమ్మా కొడుతున్నారా? రారని అనుకున్నవాళ్ల వచ్చి ఆశ్చర్యపరుస్తున్నారా?తెలంగాణ కాంగ్రెస్ చేపట్టిన వరి దీక్ష కాంగ్రెస్‌లో అనేక రాజకీయాలకు వేదికైంది. దీక్షకు పీసీసీ కసరత్తు చేసినప్పుడు పార్టీ కార్యక్రమాలకు రెగ్యులర్‌గా వచ్చేవాళ్లు వస్తారు అని అనుకున్నారు.ఈ జాబితాలో లేని వ్యక్తి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఆయన రారనే అంతా భావించారట. దీక్ష మొదలయ్యాక కూడా ఎవరికీ క్లారిటీ లేదట. దీక్షా శిబిరంలో సీనియర్ నాయకుడు వీహెచ్ మాట్లాడుతున్నప్పుడు.. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వస్తారా.. లేదా? అనే చర్చ ఉంది కదా అని ప్రశ్నించారట. దాంతో వెంకన్న కూడా వచ్చేస్తున్నారు అని ఆయన ప్రకటన చేసే వరకు ఎవరికీ తెలియదట. చివరకు పీసీసీ రేవంత్‌రెడ్డికి కూడారేవంత్‌రెడ్డి పీసీసీ చీఫ్ అయిన సమయంలో కొత్త సారథితోపాటు పార్టీ ఇంఛార్జ్ ఠాగూర్‌పై వివాదాస్పద కామెంట్స్ చేశారు ఎంపీ వెంకటరెడ్డి. ఆ తర్వాత హుజురాబాద్ ఉపఎన్నిక పలితాలపై ఆయన చేసిన కామెంట్స్ సైతం పార్టీని ఇరకాటంలో నెట్టాయి. దీనికితోడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. పార్టీ నాయకులతో అంటీ ముట్టనట్టు ఉంటూ వచ్చారు. ఇకపై నియోజకవర్గానికే పరిమితం అని ప్రకటించేశారు కూడా. ఈ పరిణామాలతో రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డిలు కలిసి వేదిక పంచుకునే అవకాశాల్లేవని పార్టీ వర్గాలు డిసైడ్ అయ్యాయి. ఈ చర్చ జరుగుతున్న సమయంలో ట్విస్ట్ ఇచ్చారు కాంగ్రెస్ ఎంపీ.ఇందిరాపార్క్ దీక్షకు ముందు రోజు.. తన క్యాడర్‌కి ఎస్ఎంఎస్ లు పంపించారు ఎంపీ కోమటిరెడ్డి. అందరూ రావాలని కోరారట. ఆ విధంగా దీక్ష మొదటిరోజు 12 గంటల సమయంలో తన క్యాడర్‌తో ర్యాలీగా ఇందిరా పార్క్ దీక్ష వేదిక మీదకు వచ్చారాయన. రాత్రి బస కూడా ఇందిరా పార్క్‌లోనే. అప్పటి వరకు ఎడముఖం.. పెడముఖంగా ఉన్న రేవంత్.. కోమటిరెడ్డిలను ఫొటోలలో బంధించేందుకు అంతా పోటీపడ్డారు. నాయకులు సైతం అంతా కలిసిపోయినట్టుగా ఫొటోలకు ఫోజులిచ్చారు.దీక్షా వేదిక దగ్గర రిఫ్రెష్ అవ్వడానికి రేవంత్‌రెడ్డి కోసం కార్‌వ్యాన్ బుక్ చేశారు. రాత్రి అయ్యాక? రేవంత్‌కి ధీటుగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా కార్‌వ్యాన్ తెప్పించారు. ఇలా ఒకరికి ఒకరు పోటా పోటీగా ప్రదర్శన ఇచ్చినట్టు అయ్యింది. కేడర్ మాత్రం.. దీక్ష శిబిరం వద్ద కోమటిరెడ్డి జిందాబాద్ అని నినదిస్తూ కాసేపు హడావుడి చేసింది. దీక్ష ముగిశాక..వేదిక నుంచి ఇద్దరూ ఒకరి వెనక ఒకరు తమ కాన్వాయ్‌లో వెళ్లిపోయారు. వాస్తవానికి రారు అనుకున్న కోమటిరెడ్డి రావడం పార్టీలో పెద్ద చర్చగా మారింది. వస్తారు అనుకున్నవారు హ్యాండివ్వడమూ అంతే చర్చకు దారితీస్తోంది. ఎవరి వాదన ఎలా ఉన్నా.. ఇకపై గొడవలు పక్కనపెట్టి ఐక్యంగా పనిచేస్తామని ప్రకటించారు నాయకులు.మరి.. వారి మాటలు నీటిమీద రాతలావుతాయో.. నిజంగానే కలిసి పనిచేస్తారో చూడాలి.

# రికార్డుల జీఎస్టీ




వస్తు సేవల పన్ను (జీఎస్టీ) గణాంకాలను ప్రభుత్వం విడుదల చేసింది ఇప్పటికే జీఎస్‌టీ నష్ట పరిహారం పై.. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని? ఆమె క్లారిటీ ఇచ్చారు.నవంబర్ 2021లో జీఎస్టీ వసూళ్ల 1,31,526 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. అక్టోబర్‌తో పోలిస్తే జీఎస్టీ వసూళ్ళలో పెరుగుదల కనిపించింది. అక్టోబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు 1.30 లక్షల కోట్లు. దేశంలో జీఎస్టీ అమలు తర్వాత ఇది రెండో అతిపెద్ద వసూళ్లు. ఈ ఏడాది ఏప్రిల్‌లో అత్యధిక జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. అప్పుడు 1.41 లక్షల కోట్లు జీఎస్టీ ద్వారా వసూలు అయ్యాయి. అయితే నవంబర్‌లో కలెక్షన్లు ఆశించిన స్థాయిలో లేవు. నవంబర్‌లో జీఎస్టీ వసూళ్లు ఇప్పటివరకు ఉన్న అన్ని రికార్డులను బద్దలు కొట్టవచ్చని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ అంచనా వేసింది.పన్ను వసూళ్లలో సీజీఎస్టీ వాటా రూ.23,978 కోట్లుగా ఉంది. ఐజీఎస్టీ వాటా రూ.66,815 కోట్లు కాగా, రాష్ట్రాల వాటా రూ.31,127 కోట్లు. ఐజీఎస్టీలో రూ.32,165 కోట్లు దిగుమతి కాగా, రూ.9,607 కోట్లు సెస్‌గా మిగిలిపోయాయి. గతేడాది నవంబర్‌లో రూ.1.04 లక్షల కోట్లతో పోలిస్తే ఈ ఏడాది నవంబర్‌లో పన్ను వసూళ్లు 25% ఎక్కువ. 2019-20 నవంబర్‌తో పోలిస్తే ఇది 27% ఎక్కువ.అక్టోబర్‌లో మొత్తం 7.35 కోట్ల ఈ-బిల్లులు వచ్చాయి. ఇప్పటి వరకు అత్యధిక ఈ-బిల్ జనరేషన్ మార్చి 2021లో జరిగింది. దీని ప్రభావం ఏప్రిల్ 2021లో రికార్డ్ కలెక్షన్ రూపంలో చూపబడింది. వాస్తవానికి, ఇ-బిల్లు రూపొందించిన తర్వాతి నెలలో పన్ను వసూలు డేటా వస్తుంది. అక్టోబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.1.3 లక్షల కోట్లు. ఇది 2020 అక్టోబర్‌తో పోలిస్తే 34% ఎక్కువ.జీఎస్టీ కౌన్సిల్ సమావేశం నవంబర్ 27న జరగాల్సి ఉండగా వాయిదా పడింది. ఈ సమావేశంలో జీఎస్టీ రేటు, శ్లాబ్‌ను మార్చాలని నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఈ విషయంలో ఫిట్‌మెంట్ కమిటీ పలు సిఫార్సులు చేసింది. అయితే నవంబర్‌లో ఈ-బిల్లు ఉత్పత్తి తగ్గింది. అంటే డిసెంబరులో పన్ను వసూళ్ల తక్కువగా ఉంటాయన్నారు.

నవంబర్‌లో రోజుకు సగటున 18.76 లక్షల ఈ-బిల్లులు జనరేట్ అయ్యాయి. అక్టోబర్‌లో రోజుకు 23.70 లక్షల బిల్లులు వచ్చాయి.ఈ ఆర్థిక సంవత్సరం నుంచి అంటే ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు జీఎస్టీ వసూళ్లను పరిశీలిస్తే.. మే నెలలో రూ.1.02 లక్షల కోట్ల వసూళ్లు వచ్చాయి. జూన్‌లో రూ.92,840 కోట్లకు తగ్గింది. జూలైలో మళ్లీ రూ.లక్ష కోట్లు దాటి రూ.1.16 లక్షల కోట్లకు చేరుకోగా, ఆగస్టులో రూ.1.12 లక్షల కోట్లకు చేరుకుంది. సెప్టెంబర్‌లో రూ.1.17 లక్షల కోట్లు, అక్టోబర్‌లో రూ.1.30 లక్షల కోట్లుగా ఉంది. మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.23 లక్షల కోట్లు. నవంబర్ 2020 నుండి ఇప్పటి వరకు ఒక సంవత్సరం వ్యవధిలో, రూ. 1 లక్ష కోట్ల కంటే తక్కువ వసూలు చేసిన ఏకైక నెల జూన్. మిగిలిన నెలలో లక్ష కోట్ల రూపాయలకు మించి ఉంది.. దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు? కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. జీఎస్‌టీత నష్ట పరిహారం పై ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ లోక్ సభలో కీలక ప్రకటన చేశారు. జీఎస్‌టీ అమలు వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు జరిగే?. ఆదాయ నష్టానికి ఐదేళ్ళపాటు పరిహారం చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు.ఈ పరివర్తన కాలంలో 2015-16ను ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకుని, ఆ సంవత్సరం ఆదాయంపై సంవత్సరానికి 14 శాతం రెవిన్యూ వృద్ధి ఉండే విధంగా? రాష్ట్రాల రెవిన్యూను కాపాడతామని తెలిపారు. జీఎస్‌టీ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం ఈ బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉందని తెలిపారు. జీఎస్‌టీ నష్ట పరిహారం పై ఏ రాష్ట్రం కూడా ఆందోళన చెందనవసరం లేదని ఆర్థిక మంత్రి నిర్మల సీతా రామన్ స్పష్టం చేశారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతం



ఖమ్మం, డిసెంబర్ 2, ప్రజాపాలన ప్రతినిధి:ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా మున్సిపాల్టీలో పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన ఇండోర్ స్టేడియంను వెజ్ నాన్వెజ్ మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు పక్కనే ఉన్న ఆర్అండ్బీ కార్యాలయాన్ని తనిఖీ చేసి కార్యాలయంలో %ూజు% డీఈ సిబ్బంది లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు వారిపై మెమో జారీ చేయాలని జిల్లా ఆర్అండ్బి అధికారులను ఆదేశించారు అనంతరం టీఎస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల సోషల్ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు టీఎస్ %ాఔ=ా% గురుకుల పాఠశాలలో అయిదు కోట్లతో నిర్మించతలపెట్టిన భవన నిర్మాణాన్ని అసంపూర్తిగా నిలిపివేసిన కాంట్రాక్టర్పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు టీఎస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు కోవిడ్ నిబంధనలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు పాఠశాలలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచి మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను కోరారు మున్సిపాలిటీ లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్రాజు ఎమ్మార్వో అరుణ మున్సిపల్ అధికారులు ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు

## ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ విజయ దుర్గా మాత విగ్రహ ప్రతిష్ట



మేడిపల్లి, డిసెంబర్ 2( ప్రజాపాలన ప్రతినిధి) ఉప్పల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విజయ దుర్గా మాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో కార్పొరేటర్లు మందుముల రజిత, బండారు శ్రీవాణి, రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోస్నా నాగేశ్వరరావు, మరియు డీసీ అరుణకుమారి, ఈఈ నాగేందర్ ,డి ఈ నిఖిల్ రెడ్డి, నాగమణి, ఏఈలు వసంత, కీర్తి ,రాజ్ కుమార్, విగ్నేశ్వరీ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అమ్మవారిని ప్రతిష్టించడం చాలా సంతోషం దాయకమైనది అన్నారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, రాము మరియు జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన వైరా ఏసిపి....



ఎర్రుపాలెం డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి:మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన వైరా ఏ సి పి స్నేహ మెహ్రా, సీఐ ఓ మురళి ,ఎస్ ఐ మేడా ప్రసాద్, సర్పంచ్ సుందరమ్మ, డి సి సి బి డైరెక్టర్ ఐలురూ వెంకటేశ్వర రెడ్డి మరియు వివిధ గ్రామాల సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తనిఖీల పేరుతో మెడికల్ షాప్స్ వ్యాపారాన్ని ఆగంపట్టిస్తున్నారు



మాసబ్ ట్యాంక్, 2 డిసెంబర్( ప్రజా పాలన ప్రతినిధి) మసాబ్ ట్యాంక్ లో గల ఖాజా మ్యాన్షన్ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మెడికల్ షాప్ ఫార్మాసిస్టులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లంగర్హౌజ్ ఏరియా మెడికల్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ముందుగా ఇటువంటి అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన సేవా ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేసారు. కొన్ని రకాల మందులు ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాప్స్ వారు అమ్ముతున్నారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని, అయినప్పటికీ ప్రతిఒక్క ఫార్మాసిస్ట్ కు అవగాహన కలిగి వుండటం మంచిదేనని అన్నారు. చిన్న చిన్న కారణాలతో వ్యాపారస్తులను వేధింపులకు గురిచేసే వారిపట్ల ప్రభుత్వం చూసీ చూడనట్లు వ్యవహరించరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఆన్ లైన్ మెడిసిన్ వ్యాపారాలు మమ్మల్ని దెబ్బతీసాయని రకరకాల కారణాల చేత ఇంకా ఫార్మాసిస్టులను ఇబ్బందులకు గురిచేయొద్దని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## దాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ జి.రవి





వెల్గటూర్, డిసెంబర్ 02 (ప్రజా పాలన ప్రతినిధి) : దాన్యాన్ని తీసుకోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి. రవి అధికారులను ఆదేశించారు. గురువారం బుగ్గారం మండలం లోని యశ్వంతరావు పేట, గోపాలపురం, వెల్గటూర్ మండలంలోని కిష్టరావుపేట, ఎండపల్లి గ్రామలలో ఏర్పాటుచేసిన ఐకేపీ సెంటర్లను మరియు బుగ్గరం మండలం మద్దునురు, సిరికొండ, ధర్మపురి మండలం తిమ్మాపూర్, నెరేళ్ల గ్రామలలో ఏర్పాటు చేసిన పి.ఏ.సి.ఎస్ కేంద్రాలలో ఆకస్మీక తనిఖీ నిర్వహించారు. ధర్మపురి ఏ.ఎం.సి లలో సెంటర్ లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలులో వేగం పెంచాలని సెంటర్ ఇంఛార్జిలను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ 17% తేమశాతం ఉన్న దాన్యాన్ని మాత్రమే కోనుగోలు చేయాలని,దాన్యాన్ని కొనుగోళు పూర్తిచేసిన వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలని, అవసరాన్ని బట్టి ఎక్కువ మంది కూలీలను వినియోగించుకోవాలని తెలిపారు. దాన్యం రవాణాలో ఇబ్బందుల తలెత్తకుండా రవాణా త్వరగా పూర్తయ్యేలా కోనుగోలు కేంద్రం వారిగా అవసరం మేర లారీలను వినియోగించాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వెంటనే పరిష్కరించాలని అధికారులుకు ఆదేశాలు జారీచేశారు. కేంద్రాలలో నిర్వహిస్తున్న పలు రిజిస్టర్లు తనిఖీ చేసి. తూకంలో, మిల్లులలో దాన్యం తరలింపు, దిగుమతిలో అలస్యం జరగకుండా ప్రతి కేంద్రం, మిల్లుల వారిగా పరిశీలిస్తూ చర్యలు తీసుకోవాలని అధికారులును ఆదేశించారు. ఈ పర్యటనలో డి.సి.ఎం.ఎస్. చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్ఓ పిడి వినోద్, డి.సి.ఎస్.ఓ చందన్ కుమార్, డి.ఎం.మార్కెటింగ్ ప్రకాశ్, డి.సి.ఓ రామానూజా చారి, ఎం.పి.డి.ఓ.లు., తహసీల్దార్లు సర్పంచులు స్థానిక ప్రజా ప్రతినిధులు సింగిల్విండో చైర్మన్ ఎం సి చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిసి బస్సు ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృతి



బెల్లంపల్లి డిసెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా కాశి పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వరి చర్చి కి సమీపంలో జాతీయ రహదారిపై గురువారం నాడు సాయంత్రం ఆర్టీసీ బస్సు సైకిల్ మోటార్ను ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. కాశీ పేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు మంచిర్యాల నుండి కాగ జ్ నగర్ వెళ్తూ అదే సమయంలో అటువైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన సందర్భంగా బైకును అర కిలోమీటర్ దూరం ఈడ్చుకు పోయిన సందర్భంగా మహిళా అక్కడికక్కడే మరణించగా సైకిల్ మోటార్ నడుపుతున్న వ్యక్తిని హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు తెలిసింది. చనిపోయిన మహిళ రెబ్బన గ్రామానికి చెందిన నల్ల లక్ష్మిగా తన ద్ద ఉన్న బ్యాంకు పాస్బుక్ ఆధారంగా గుర్తించామని, బైక్ నడుపుతున్న వ్యక్తి మంచిర్యాల పద్మశాలి వాడకు చెందిన గోపనపల్లి సంతోష్ గా గుర్తించామని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, ఆర్టీసీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



బోయినపల్లి, డిసెంబర్ 2, ప్రజాపాలన ప్రతినిధి:లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్వర్యంలో బోయిన్ పల్లి ఓల్డ్ ఎయిర్పోర్ట్ రోడ్ లో ఆ ప్రాంత వాసులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో ప్రధానంగా రక్త పరీక్షలు నిర్వహించి షుగర్ వ్యాధిగ్రాస్తుల గుర్తించి తగు జాగ్రత్తలు సూచించడంతోపాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైడ్ గాంధీ హాస్పిటల్ డాక్టర్ ధనశ్రీ నాయుడు, సికింద్రాబాద్ జోనల్ ఛైర్ పర్సన్ లయన్ ఉప్పుల శ్రీనివాస్, లయన్ రూప్యంధ్ర ప్రసాద్, లయన్ రాంచందర్, లయన్ విట్టలరావు యాదవ్, లయన్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్ ఫార్మాసిస్టులకు అవగాహనా సదస్సు




మాసబ్ ట్యాంక్ 2 డిసెంబర్ (ప్రజాపాలన (ప్రతినిధి) మసాబ్ ట్యాంక్ లో గల ఖాజా మ్యాన్షన్ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మెడికల్ షాప్ ఫార్మాసిస్టులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. సేవా ఫౌండేషన్ చైర్మన్, వెస్ట్ జోన్ కెమిస్ట్స్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ సలీముద్దీన్ మాట్లాడుతూ కొన్ని రకాల మందులు ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాప్స్ వారు అమ్ముతున్నారంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని, అయినప్పటికీ ప్రతిఒక్క ఫార్మాసిస్ట్ కు అవగాహన కలిగించేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేసామని తెలియజేసారు. గతంలో డ్రగ్ కంట్రోల్ అధారిటీ మాత్రమే మెడికల్ షాపులపై తనిఖీలు నిర్వహించేవని ప్రస్తుతం పోలీసులు కూడా మందుల షాపుల అమ్మకాలపై తనిఖీలు మానిటరింగ్ చేస్తున్నారని కాబట్టి ప్రతిఒక్కరిలో అవగాహన వుంటే ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావని తెలిపారు.

## అధిక ఉత్పత్తి సాదించిన రిలేల కార్మికులకు బహుమతి ప్రధానం చేసిన గని మేనేజర్ భూ శంకరయ్య





మందమర్రి డిసెంబర్ 2. ప్రజాపాలన ప్రతినిది: మందమర్రి ఏరియాలోని కెకె 5 గనిలో నవంబర్ నెల లో అధిక ఉత్పత్తిని సాదించిన రిలేల కార్మికులకు గని మేనేజర్ భూ శంకరయ్య బహుమతి ప్రధానం చేసారు. గురువారం గని ఆవరణలో ఏర్పాటు చేసాన కార్యక్రమంలో పాల్గొన్న గని మేనేజర్ భూ శంకరయ్య ముందుగా కిలేల కార్మికులకు మొదటి బహుమతి కింద పదివేల రూపాయలు, రెండవ బహుమతి కింద ఐదు వేల రూపాయలు నగదు ను అందజేసారు అనంతరం గని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గనికి నిర్దేసించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని అనుకున్న దానికంటే ముందే సాదించాలని కోరారు. నవంబర్ నెలలో అదిక ఉత్పత్తి సాదించిన రిలేల కార్మికులను ఆదర్శంగా తీసుకొని అందరూ బహుమతులకోసం ఉత్పత్తిలో పోటీపడాలని అన్నారు. అదనపు ఉత్పత్తిని సాదించి ఏరియలో అన్ని గనుల ఉద్యోగులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ రక్షణ సూత్రాలను తప్పని సరిగా పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనం ఉన్న ప్రతీ కార్మికుడు తప్పని సరిగా హెల్మెట్ దరించాలని ఆయన కోరారు. వాహనాలు ఉన్న వారికి కుటుంబాలు ఉన్నాయన్న సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గని సంక్షేమ అధికారి విశ్రాంతు రక్షణ అదికారి కుష్వా సీనియర్ అండర్ మేనేజర్ శంకర్, గుర్తింపు సంఘం ఏరియా ఉపాఅద్యక్షుడు మేడిపల్లి సంపత్ ఫిట్ కార్యదర్శి జీడి బాబు., ఏఐటియుసి నాయకులు తిరుపతి ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## మడుపల్లి లో రెండు మద్యం షాపులు ఓపెన్ చేయటంపై సర్వత్రా విమర్శలు



మధిర డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి:మధిర పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ఈ సందర్భంగా మాట్లాడుతూరీ మున్సిపాలిటీ పరిధి లోని మడుపల్లి గ్రామం లో రెండు మద్యం షాపులు ఓపెన్ చేయటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిని కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాను. మూడు వేల జనాభా ఉన్న గ్రామానికి రెండు మద్యం షాపులు ఓపెన్ చేయటానికి అవకాశం ఎలా ఇచ్చారు అని అధికారులును ప్రశ్నిస్తున్నారు. ఈ యొక్క నిర్ణయాన్ని ఎక్సైజ్ శాఖ వారు వెనక్కి తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడానికి మ దుపల్లి గ్రామ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఈ యొక్క షాపులకు దగ్గరలో పవిత్రమైన పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం మరియు అంగనవాడి స్కూల్ నడపబడుతున్న ది. పైగా ఈ ఒక్క మద్యం షాపులు ఎస్సీ బీసీ కాలనీ కు అతి దగ్గరగా ఉన్నవి. దీనివల్ల గ్రామంలో యువత మద్యానికి అలవాటు అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. కావున మధిర ఎక్సైజ్ సిఐ యొక్క షాపులను మార్చ వలసినదిగా కోరుతున్నాము. లేనిపక్షంలో అతి త్వరలో పెద్ద ఎత్తున మహిళలతో ఉద్యమం చేస్తామని డిమాండ్ చేస్తున్నాము.


## ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది

### డిసిఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు..





పాలేరు డిసెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి :భైరవుని పల్లి గ్రామంలో నూతన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఖమ్మం డీసీఎంఎస్ డైరెక్టర్ ,నాగుబండి శ్రీనివాసరావు మండల కేంద్రంలోని భైరవునివల్లి గ్రామంలో నూతన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, పిఎసిఎస్ చైర్మన్ మరియు గ్రామ అధ్యక్షులు శ్రీ.డా.నాగుబండి శ్రీనివాసరావు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం లో ప్రతి రైతు పండించిన ధాన్యాన్ని ప్రతి గింజను సొసైటీ ద్వారా గాని ఐకేపీ ద్వారా గాని డీసీఎంఎస్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరతో కొనడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశానుసారం వడ్ల యొక్క తేమ శాతం మరియు తాలు తక్కువగా ఉండేటట్లు సరిచూసుకోవాలి అని, రైతులందరూ తమ యొక్క ఆధార్ కార్డు నెంబర్ కి ఫోన్ నెంబర్ లింక్ చేయించుకోవాలని సూచించారు, ఆధార్ కార్డ్ నెంబర్ కి ఆధార్ సెంటర్లో కానీ,పోస్ట్ఆఫిస్లో కానీ మీ సేవ కేంద్రాల్లో గాని ఫోన్ నెంబర్ నీ లింక్ చేసుకోవాల్సిందిగా సూచించారు మండల మన నియోజకవర్గ పరిధిలోని రైతులకు ఎటువంటి సమస్యలు వచ్చినా నేను అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు విజయ్ భాస్కర్ పైనంపల్లి,ఏఈఓ శశిరేఖ ,సర్పంచ్ గురవమ్మ తదితరులు పాల్గొన్నారు



ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 03, డిసెంబరు 2021

## ఊపందుకున్న 'బీ-టీమ్' వ్యూహాలు

వానాకాలం, చలికాలం, ఎండాకాలం లాగా దేశంలో బీటీమ్ కాలం నడుస్తోంది. రాష్ట్రాల్లో బలం లేనప్పుడు, ఆ రాష్ట్రాల్లో ప్రధాన ప్రత్యర్థిని (కాంగ్రెస్‌ని) బీటీమ్‌లతో నామరూపాల్లేకుండా చేయాలి. ప్రస్తుతం బీజేపీ దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న వ్యూహం ఇదే. జాతీయ కిసాన్ నాయకుడు రాకేష్ తికాయత్ తెలంగాణ రాష్ట్రానికి వచ్చి ఇందిరాపార్కు వద్ద బీజేపీకి టీఆర్ఎస్ బీటీమ్ అని ప్రకటించి సంచలనం రేపారు. నిజానికి 2014 ఎన్నికల తర్వాత బీజేపీకి అనుబంధంగానే టీఆర్ఎస్ కార్యకలాపాలు ఉంటున్నాయి. కేంద్రంలో బీజేపీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి బలంగా సమర్థన ఇచ్చే నాయకుడిగా కేసీఆర్ గుర్తింపు పొందారు. జీఎస్టీ చట్టాన్ని దేశంలో ఆమోదించిన తొలి రాష్ట్రం తెలంగాణయే. నోట్ల రద్దు నిర్ణయానికి కేసీఆర్ ఇచ్చినంత సమర్థన మరెవరూ ఇవ్వలేదు. ఇదొకటే కాదు, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు, సమాచార హక్కు చట్టానికి సవరణతో పాటు కీలక చట్టాల ఆమోదంలో టీఆర్ఎస్ పాత్రను, అది బీజేపీకి చేసిన మేలును ఎవరూ మరిచిపోరు. దేశంలో రెండు రకాల బీటీమ్‌లు ఉన్నాయి: జాతీయస్థాయిలో బీజేపీని సమర్థిస్తూ రాష్ట్రస్థాయిలో వ్యతిరేకించే టీమ్‌లు. రెండు స్థాయిల్లోనూ బీజేపీని వ్యతిరేకించే టీమ్‌లు. మొదటి కోవకు చెందినవే ఏపీలో వైసీపీ, తెలంగాణలో టీఆర్ఎస్. ఇక రెండో కోవకు చెందిన పార్టీలుగా ఆమ్ ఆద్మీతో పాటు తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), మజ్లిస్‌లను పేర్కొనవచ్చు. 2014 సాధారణ ఎన్నికల తర్వాత వీటి కార్యకలాపాలు క్రియాశీలంగా మారాయి. టీఎంసీని పరిశీలిస్తే బెంగాల్‌లో బీజేపీకి ప్రాణం పోసి పెంచుతున్న పార్టీ ఇదేనని అర్థమవుతుంది. బీజేపీని ఎదిరించే సత్తా తమకే ఉందని ప్రకటించి, ప్రస్తుతం ఆ పార్టీ కోసం దేశమంతా విస్తరించే పనిలో పడింది. అందులో భాగంగానే కాంగ్రెస్‌ను మేఘాలయ, గోవా, త్రిపుర, అసోంలో దెబ్బతీయడానికి బలంగా ప్రయత్నాలు ప్రారంభించింది. గోవాలో మాజీ ముఖ్యమంత్రిని పార్టీలో చేర్చుకుంది. మేఘాలయలో 12మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, అసోంలో మాజీ ఎంపీని చేర్చుకొని రాజ్యసభ పదవిని కట్టబెట్టింది. 2007 బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ పొత్తుతో బరిలో దిగిన టీఎంసీ ఆ ఎన్నికల్లో 30 స్థానాల్లో గెలిచింది. 2011 ఎన్నికల్లో లెఫ్ట్ ఫ్రంట్‌ను ఓడించి ఆ రాష్ట్రాన్ని కల్లోలిత రాష్ట్రంగా మార్చడంలో టీఎంసీ సఫలీకృతమయింది. ఏ పార్టీని దేశంలో తానే ఎదిరించగలనని టీఎంసీ ప్రకటించిందో, ఆ పార్టీకి 2021 ఎన్నికల్లో 77 స్థానాలతో ప్రధాన ప్రతిపక్ష స్థాయిని కట్టబెట్టడంలో మమతా బెనర్జీ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. ఆ రాష్ట్రంలో ప్రగతిశీలసెక్యులర్ శక్తులు నామరూపాల్లేకుండా పోవడానికి మమతా బెనర్జీ విధానాలే కారణం. 2021 ఎన్నికల్లో కాంగ్రెస్, లెఫ్ట్‌ఫ్రంట్‌లకు ఒక్క సీటు కూడా రాకుండా పోవడంలో పరోక్ష పాత్ర బెనర్జీదే. 'నువ్వు నేను కొట్లాడుదాం, మధ్యలో మిగిలిన ఏ పార్టీ లేకుండా నమిలేద్దాం, చివరికి మనమిద్దరమే ఉందాం' అనే సూత్రం బెంగాల్‌లో విజయం సాధించింది. ఆ తర్వాత న్యూఢిల్లీలోనూ సఫలమైంది. తెలంగాణలో 2019 పార్లమెంట్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, తాజాగా జరిగిన హుజూరాబాద్ ఎన్నికల వాతావరణం, ఫలితాలు ఇవే నిరూపించాయి. తెలంగాణ సమాజంలో మిగిలిన కొంత చైతన్యం ఈ కుట్రలను గుర్తించింది. అందుకే కాంగ్రెస్ ఉనికి వాటికి మిణుగురు వెలుగులా కనిపిస్తోంది. రాకేష్ తికాయత్ మరో వాస్తవాన్ని కూడా వెల్లడించి తెలంగాణ ప్రజలను అప్రమత్తం చేసి వెళ్లారు. బీజేపీ దేశంలో ఎక్కడ బలహీనంగా ఉంటుందో, ఓడిపోయే అవకాశం ఉంటుందో ఆ రాష్ట్రంలో, ఆ ప్రాంతంలో మజ్లిస్ వెళ్లి పోటీ చేస్తుందన్నారు. తెలంగాణలో 12శాతం నుంచి 14శాతంగా ఉన్న ముస్లింల జీవన ప్రమాణాలు మార్చడానికి మజ్లిస్ చేసిన ప్రయత్నాలేవీ లేవు. పాతబస్తీలో ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేయడంలో కీలకపాత్ర మజ్లిస్‌దే. డజన్లకొద్దీ ప్రభుత్వ పాఠశాలల స్థలాలను మాయం చేయడంలో ఆ పార్టీ ప్రముఖ భూమికను పోషించింది. ముస్లింల జీవితాలు మార్చడానికి పుట్టుకొచ్చిన ఈ పార్టీ వారి జీవితాలను మార్చే పని ఒక్కటి కూడా చేయకపోగా దేశంలో ముస్లింలకు మరింతమంది కొత్త శత్రువులను కట్టబెడుతోంది. దేశవ్యాప్తంగా ఆ పార్టీ విస్తరణ సెక్యులర్ శక్తులకు ప్రమాదకరంగా మారి మతతత్వశక్తులకు బలాన్ని పెంచుతోంది. మహారాష్ట్రలో రెండు దఫాలుగా, తాజాగా బిహార్ ఎన్నికలు, త్వరలో జరుగనున్న యూపీ, గుజరాత్ ఎన్నికల్లో బీజేపీకి ఆయాచిత లబ్ధిని చేకూర్చడంలో మజ్లిస్ సహాయసహకారాలు అందిస్తోంది. మహారాష్ట్రలో శివసేనతో కాంగ్రెస్ ఎన్‌సీపీ పొత్తుపెట్టుకోవడాన్ని తప్పుపట్టే ఆ పార్టీ, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనార్టీలు ఏ పరిస్థితిలో ఉన్నారో, శివసేన కాంగ్రెస్ ఎన్‌సీపీ పాలిత ప్రాంతాలలో ఏ పరిస్థితిలో ఉన్నారో తేడా గుర్తిస్తే మేలు. బలంగా ఉన్నచోట బీజేపీ నేరుగా కాంగ్రెస్ సెక్యులర్ శక్తులతో పోరాడుతుండగా బలంగా లేనిచోట బీటీమ్‌ల సహాయం తీసుకుంటుంది. పొరుగు రాష్ట్రం ఏపీని పరిశీలిస్తే అధికారంలో ఉన్న వైసీపీ జాతీయ స్థాయిలో బీజేపీ బీటీమ్ అనేకన్నా, దాదాపు అనుబంధ పార్టీగానే సహాయ సహకారాలు అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో వచ్చినప్పటి నుంచే కాకుండా అంతకుముందు నుంచే ఆ పార్టీ బీజేపీకి బలంగా సహాయపడుతోంది. బీజేపీకి ప్రధానవనరుగా ఉన్న ముకేష్ అంబానీ సన్నిహిత సహచరుడు పరిమళ్ నత్వానీకి 2020లో రాజ్యసభ సీటు ఇవ్వడం ద్వారా బీజేపీతోను, ఆ పార్టీ ప్రధాన మద్దతుదారు ముకేష్ అంబానీతోను వైసీపీకి ఉన్న అనుబంధమేమిటో తేలిపోయింది. 2009 సెప్టెంబరులో ఏపీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోతే, ఆ చావుకు రిలయన్స్ అధినేత కూడా కారణమంటూ జగన్ మద్దతుదారులు రాష్ట్రంలో ఉన్న రిలయన్ ఫ్రెష్ దుకాణాలపై చేసిన దాడులు మరిచిపోలేనివి. తన తండ్రి చావుకు కారణమంటూ ఏ వ్యక్తిపై అభియోగాలు మోపారో ఆ వ్యక్తికి మేలు చేసేలా కీలకమైన రాజ్యసభ సభ్యత్వం ఇచ్చారు! దీనితో వైసీపీ బీజేపీలో అంతర్భాగమన్న సంగతి అర్థమైపోతుంది. ఆ పార్టీ వైఎస్ పేరు పెట్టుకున్నప్పటికీ దానికి సైద్ధాంతిక భూమిక అంటూ ఏమీ లేదని పలు పరిణామాలు నిరూపించాయి. తెలంగాణలో వరిధాన్యం విషయంలో కేంద్రాన్ని కాకుండా బీజేపీ రాష్ట్ర నేత బండి సంజయ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు సీఎం కేసీఆర్. ఆ విధంగా రాష్ట్రంలో బీజేపీ, టీఆర్ఎస్, మజ్లిస్ మాత్రమే మనుగడలో ఉండాలనే సంకేతాలు ఇచ్చారు. ఈ పరిణామాలు తన యుద్ధం బీజేపీతో తప్ప, కాంగ్రెస్‌తో కాదనే సత్యాన్ని చాటిచెప్పాయి. అచ్చం ఇవే ఎజెండాలు త్వరలో ఎన్నికలు జరుగనున్న పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, యూపీ, మణిపూర్‌తో పాటు ఇప్పటికే ఎన్నికలు పూర్తయిన ఢిల్లీ, బెంగాల్‌లో కూడా అమలు అవుతున్నాయి. తెలంగాణలో ఈ వ్యూహాలు మరే రూపాన్ని సంతరించుకుంటాయో చూడాలి. లేక తికాయత్ హెచ్చరికలతో తెలంగాణ సమాజం మేల్కొంటుందా అన్నదీ గమనించాలి.

## ఆ రథ గోపురం ఏమయింది?

హంపి రాతి రథానికి పరిచయం అక్కరలేదు. అయితే మనం ఇప్పటివరకు ప్రత్యక్షంగానూ, పాఠ్యపుస్తకాల్లోనూ, ఆఖరికి 50 రూపాయల కరెన్సీ నోట్ పైన కూడా ముద్రించి ఉన్న (హంపి విఠలాలయంలోని) సుప్రసిద్ధ రాతి రథం చిత్రంలో ఉన్న విధంగా కాకుండా వేరే విధంగా ఉండడం స్పష్టంగా గమనించవచ్చు. ఈ చిత్రాన్ని స్పష్టంగా చూడండి. విఠలాలయంలోని రాతి రథంపైభాగంలో ఇటుకలతో నిర్మించిన అందమైన గోపురం ఉంది. హంపిలోని ప్రసిద్ధ విఠల ఆలయ ప్రాంగణంలో ఉన్న రాతి రథంపై గోపురాన్ని ఎవరు తొలగించారు లేదా కూల్చివేశారు? సరే, ఎవరో కూల్చి వేశారనే అనుకున్నా ఈ నిర్మాణాలను పరిరక్షించే భారతీయ పురాతత్వ శాఖ దానిని ఎందుకు పునరుద్ధరించలేదు? లేదా కనీసం ఇప్పుడు ఉపయోగిస్తున్న ఫోటోలలోనైనా గోపురంతో కూడిన రాతి రథాన్ని ఎందుకు చూపడం లేదు? ఈ ప్రశ్న ఇప్పటికీ చరిత్రకారులను, చరిత్ర పరిశోధకులను వేధిస్తోంది. కర్ణాటకలోని అద్భుత దేవాలయాలు, శిల్ప సంపద, నిర్మాణాలు, శిల్పాలు మధ్యయుగంలో ఖిల్జీలు, తుగ్లక్‌లు, బహమనీలు మొదలైన వారిచే దాడులకు గురై ధ్వంసం చేయబడ్డాయి. అయితే హంపిలోని రాతి రథంపై ఉన్న అందమైన, విశిష్టమైన గోపురాన్ని ఎవరు ధ్వంసం చేశారు? అన్న ప్రశ్నకు స్పష్టమైన సమాధానం ఎవరూ చెప్పడం లేదు. బహమనీ సుల్తాన్ సైనికుల చేతిలో హంపి రాతి రథం పైనున్న గోపురం ధ్వంసం అయి ఉండవచ్చని ఒక దుర్మార్గపు అజ్ఞానంలో అందరం ఉన్నాం. ఇరవయ్యో శతాబ్దం ప్రారంభంలో, హంపిని సందర్శించిన కొంతమంది విదేశీ ఫోటోగ్రాఫర్ల కెమెరాల్లో ఈ రాతి రథం గోపురం స్పష్టంగా బంధించబడింది. అంటే, ఈ గోపురం మాత్రం ధ్వంసానికి గురికాలేదని చెప్పవచ్చు. ఆ ఛాయాచిత్రాలను బ్రిటీష్ ప్రభుత్వ విభాగాలు తమ ఆర్కైవ్‌లలో భద్రపరిచాయి, అయితే, ఇవి ఇంగ్లాండ్‌లో



సురక్షితంగా, చరిత్రకారులు, పరిశోధకుల అధ్యయనాలకు మాత్రమే పరిమితమై ఉన్నాయి. ఎడ్మండ్ డేవిడ్ లోయిన్ అనే బ్రిటీష్ ఫోటోగ్రాఫర్ హంపిలోని విఠల దేవాలయ సముదాయంలోని అన్ని ఆలయాలు, శిల్పసంపదలను తన ఫోటోలలో బంధించాడు. ఈ ఫోటోలలో రాతి రథంపై ఇటుకలతో నిర్మించిన అందమైన గోపురం ఉంది. దశాబ్దాల నిర్లక్ష్యానికి సమాధానంగా విఠల ఆలయం సముదాయంలోనూ, రాతి రథంపై పెరిగిన మొక్కలు కూడా ఆ చిత్రాలలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆలయ ప్రాంగణమంతా గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగినట్లు కూడా చిత్రాలలో గోచరమవుతుంది. ఇక్కడ మరో విషయాన్ని ప్రస్తావించుకోవాలి. తాడిపత్రిలోని చింతల వెంకటరమణ దేవాలయంలోనూ హంపి మాదిరి రాతి రథం ఉంది. ఈ వెంకటరమణ ఆలయాన్ని కృష్ణ దేవరాయుల సామంతులైన పెమ్మసాని తిమ్మ నాయుడు, రామలింగ నాయుడులు నిర్మించారు. అదే కాలంలో నిర్మించిన తాడిపత్రి ఆలయంలోని రథం, దానిపై గోపురం ఇప్పటికీ అలాగే ఉన్నాయి. కానీ, హంపి రాతి రథంపై ఉన్న గోపురం, అది నిర్మితమైన ఐదు శతాబ్దాల తర్వాత 20వ శతాబ్దం మధ్యకాలంలో ధ్వంసమైనట్టుగా భావిస్తున్నారు. శత్రు మూకలు దాడి చేసిన తర్వాత కూడా మిగిలి ఉన్న ఈ అద్భుత గోపురం 20వ శతాబ్దపు 'ఆధునిక' అధికారుల చేతుల్లో తొలగింపునకు గురైందని, హొయసల నిర్మాణాలపై అధ్యయనం చేస్తున్న ప్రముఖ చరిత్రకారుడు రవి నవలవల్లి ఆరోపిస్తున్నారు. హంపి రాతి రథంపై ఉన్న ఇటుక గోపురం ఎంతో అందంగా, రంగురంగుల్లో ఉండాలి. అనంతర దశాబ్దాలలో ఈ గోపురం ఎందుకు అదృశ్యమైంది? ఇది ప్రమాదవశాత్తు జరిగిందా? ప్రకృతి విపత్తా? నిర్లక్ష్యమా లేదా దుశ్చర్యా? అనే ప్రశ్నలు ఈ చరిత్రకారుడు సంధిస్తున్నారు. ఈ రాతి రథంపై చాలా కాలం క్రితం ఒక ఆంగ్ల దినపత్రికలో ప్రచురించిన ఒక వ్యాసంలో 'రథంపై ఒక గోపురం ఉంది. ఇది ఒక దేవాలయం. ఈ రాతి రథాన్ని లాగే విధంగా గుర్రాలు ఉండేవని, అయితే ఆ అశ్వాల స్థానంలో రాతి రథానికి రెండు ఏనుగుల విగ్రహాలు తగిలించారని' ఆరోపించారు. ఒక్క విషయం మాత్రం స్పష్టం, కృష్ణదేవరాయులు కళింగ యుద్ధంలో గెలిచినప్పుడు, విజయ చిహ్నంగా నిర్మించిన ఈ అందమైనరాతి రథంపై ఉన్న గోపురం తరువాతి సంవత్సరాలలో సురక్షితంగా ఉంది. ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ద్వారా బ్రిటిష్ వారిచే శుభ్రం చేయబడి రక్షించబడిన ఈ అందమైన రాతిరథం గోపురం అనంతర కాలంలో అదే బ్రిటిష్ పాలకుల హయాంలో ధ్వంసమైంది. నేటికీ మన దేశంలో గుప్తనిధులకై చారిత్రక నిర్మాణాలను ధ్వంసం చేసే బాధాకరమైన పరిస్థితి నెలకొంది. గుప్త నిధుల అన్వేషణ కోసం చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, స్థావరాలు, శాసనాలు, గోడలను ధ్వంసం చేసే ముఠాలు ఇప్పటికీ సంచరిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే హంపి శిలా రథ గోపురంలో గుప్త బంగారం నిధులు ఉండవచ్చనే అనుమానంతో కొంతమంది దుండగులు ఆ గోపురాన్ని ధ్వంసం చేసి ఉండవచ్చనే వాదన కూడా ఉంది. అయితే, బ్రిటిష్ పాలకుల హయాంలో బోధ్ గయలోని బుద్ధ దేవాలయం స్తూపాన్ని అందంగా పునర్నిర్మించారు. ఇదే సమయంలో శిలా రథంపై గోపురాన్ని ఎందుకు నిర్మించలేదనే సంశయం కూడా ఉన్నది. హంపి రాతి రథాన్ని ఎందుకు వదిలివేసారు? రాతి రథం లోపల దిగిన ఫోటోలు చూస్తుంటే ఈ ప్రశ్నలన్నీ తలెత్తుతున్నాయి. హంపి రథానికి గోపురం ఉందనే విషయానికి మరింత ప్రాచుర్యం కల్పించాలి. మన పాఠ్యపుస్తకాల కమిటీ దీనిపై శ్రద్ధ చూపాలని, టూరిస్ట్ గైడ్‌లకు విపులంగా తెలియజేయాలని చరిత్రకారులు డిమాండ్ చేస్తున్నారు. నాలుగు దశాబ్దాల క్రితం ఉన్న ఆ గోపురాన్ని ఎందుకు పునర్నిర్మించలేకపోతున్నారు? బ్రిటిష్ ఫోటోగ్రాఫర్లు తీసిన ఫోటోల ఆధారంగా భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ స్మారక చిహ్నమైన హంపి శిలారథంపై నిన్నటి వరకు ఉన్న ఇటుక బురుజును పునర్నిర్మించాలి. మన వారసత్వాన్ని మనం గౌరవించుకోవాలని కర్ణాటక రాష్ట్రంలోని చరిత్రకారులు ఉద్యమిస్తున్నారు. ఇది మంచి పరిణామమే. అయితే, కేంద్ర పురావస్తు శాఖ నిబంధనలు, ప్రపంచ వారసత్వ సంపద నియమ నిబంధనలను అనుసరించి ప్రస్తుతం ఉన్న చారిత్రక కట్టడాలను ఏమాత్రం పునర్నిర్మాణం చేయవద్దని నిబంధనలున్నాయి. కాగా, వాటిని సంప్రదాయ పద్ధతిలో మాత్రమే మరమ్మతులు, పునర్నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందనే అంశాల ప్రాతిపదికగా ఈ గోపురాన్ని పునర్నిర్మాణం చేయాలని కేంద్ర పురావస్తు శాఖను అభ్యర్థించవచ్చు.

## సేంద్రియ సేద్యం సంక్షోభాలను తగ్గించగలదా?

శ్రీలంక వ్యవసాయ సంక్షోభ నేపథ్యంలో సేంద్రియ సేద్యం మరోసారి చర్చనీయాంశమైంది. ఇటీవల ఈ అంశాన్ని సైన్స్ పర్యావరణ ఉద్యమ సంస్థ వారు తమ 'డౌన్ టు ఎర్త్' పత్రిక ద్వారా చర్చించగా, 'టైమ్స్ ఆఫ్ ఇండియా, ది హిందూ' వ్యాసకర్తలు కూడా చర్చించారు. ఈ సేంద్రియ వ్యవసాయ సంస్కరణ శ్రీలంక ప్రభుత్వ అనాలోచిత చర్యగా వ్యవసాయ రంగ నిపుణుడు డా॥ ధర్మకీర్తి (పెరడేనియా విశ్వవి ద్యాలయం-శ్రీలంక) వర్ణించారు. నిజంగా ఈ వ్యవసాయ విధానం వల్లే శ్రీలంకలో ఆహార సంక్షోభం వచ్చిందా? లేక వేరే ఇతర పాలనా రంగ లోపాల వల్ల జరిగిందా? అనే అంశం మీద కూడా ఆసక్తి నెలకొంది. వ్యవసాయ రసాయన కంపెనీలు, ప్రభుత్వ వ్యతిరేకులు ఈ పరిస్థితిని పెద్దదిగా చేసి ప్రచారం చేస్తున్నారని కొందరంటే...ప్రభుత్వ తొందరపాటు నిర్ణయం వల్ల, అపరిపక్వ సంస్కరణాభిలాష వల్ల ఈ సంక్షోభం వచ్చిందని మరి కొందరు అంటున్నారు. ఈ పంట సంవత్సరంలో శ్రీలంక ప్రభుత్వం వ్యవసాయ రసాయనాల దిగుమతులను పూర్తిగా నిషేధించింది. ఆ దేశ సామాన్య వ్యవసాయదారులను ముఖ్యంగా 'వరి' వంటి మౌలిక ఆహార పంట, తేయాకు వంటి ముఖ్య వ్యాపార పంట సాగుదారులను ప్రభుత్వ సంస్కరణ ఇబ్బందుల్లోకి నెట్టింది. పైగా ప్రభుత్వ వ్యవసాయ శాఖ, పాలనా రంగ అధికారులు ప్రత్యామ్నాయ వ్యవసాయ వనరులను కల్పించకుండా, వాటి ప్రాధాన్యతను ప్రచారం చెయ్యకుండా, రసాయనాలు వాడకూడదని నియంత్రించడం రైతులను ఇబ్బందులకు గురి చేసినట్లు అర్థమౌతున్నది. రసాయనాలకు ప్రత్యామ్నాయమైన జీవన, పచ్చి రొట్ట, కంపోస్టు, పశువుల ఎరువుల వంటి వాటిని అందుబాటు లోకి తేలేకపోవటం రైతులను నష్టపరచింది. అదేవిధంగా భారతదేశం నుండి దిగుమతి చేసుకొన్న "ద్రవ నత్రజని" ఎరువు విలువ వారికి తెలియలేదు. నిజానికి ఇఫ్‌కో (ఐఎఫ్ఎఫ్‌సిఓ) వారి ద్వారా రూపొందించబడ్డ "నానో రాజా" ఎరువు యూరియా వంటి ఎరువుల పొదుపు లేక అదుపులో ప్రయోజనకారి. అలానే చైనా నుండి దిగుమతి అవ్వాల్సిన జీవన ఎరువులు లోపభూయిష్టంగా వున్నాయని తిరస్కరించటం మరో నష్టదాయక పరిణామం. ఫలితంగా రైతులు రెంటికి చెడ్డ రేవడి అయ్యారు. వరి పంట దిగుబడులు అనూహ్యంగా పడిపోవటం, దేశ ప్రజల ఆహార రంగ అందుబాటుకు నష్టకరంగా పరిణమించింది. వాస్తవానికి శ్రీలంక సహజ వనరులు, వ్యవసాయ వాతావరణం, జీవ వైవిధ్యం, కుటుంబ వ్యవసాయ విధానాలు అక్కడి ప్రజలకు పటిష్ట ఆహార భద్రత కల్పించగలిగాయి. శ్రీలంక వంటి దేశాల వరి వ్యవసాయం (తక్కువ వనరుల వినియోగం) చాలా దేశాలకు విస్తరించింది. ఆ దేశ వరి, తేయాకు పంటల పరిశోధనలు ఎందరినో ప్రభావితం చేశాయి. ఇక్కడ జరిగిన మార్పు-పూర్తిగా సేంద్రియ సాగు వైపు మరలి, వ్యవసాయ రసాయనాల దిగుమతులపై ఆంక్షలు విధించటం-రైతులను సమాయత్తం చేయకుండా జరిగిందని, సేంద్రియ పంటల సాగులో, ప్రారంభ దశలో పంట దిగుబడులు అంతగా పెరగవని తెలిసి కూడా ప్రభుత్వం మొండి పట్టుతో ఉందని తెలుస్తున్నది. శ్రీలంక వ్యవసాయ రంగ ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే మనకు కొన్ని విషయాలు అర్థమౌతున్నాయి. సేంద్రియ సేద్యం ప్రస్తుతం నడిచే రసాయనాల ఆధారిత (హరిత విప్లవం ద్వారా రూపొందిన విధానం) వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా ఉండగలదా? వుంటే ఈ తరహా వ్యవసాయ విధానం ప్రపంచం మొత్తం మీద కేవలం 1.5 శాతం మంది రైతులే ఎందుకు చేస్తున్నారు? ఇది ఎందువల్ల విస్తరించటంలేదు? ప్రకృతి సేద్యం, సేంద్రియ సేద్యం ఒకటేనా? "గాలిలో దీపం" తాత్వికతకు నిదర్శనమైన ప్రకృతి వ్యవసాయాన్ని, సేంద్రియ సేద్యంతో పోల్చవచ్చా?

ప్రభుత్వ విధానాలు మారకుండా కేవలం పంటల సాగు విధానాలు మార్చితే సంక్షోభాలు ఆగిపోతాయా?

కుటుంబ వ్యవసాయ విధానాలు లేని దేశాల్లో ఈ సేంద్రీయ సాగు పద్ధతులు అమలు చేయగలమా? భూ సంబంధాలు మారకుండా ఇది సాధ్యమేనా?

సేంద్రియ/ప్రకృతి/రసాయనాలు లేని వ్యవసాయం వల్ల ఆహార (భద్రతకు) ఉత్పత్తులకు ముప్పు ఏర్పడుతుందా? వంటి అంశాలను మరోసారి చర్చించుకోవాల్సి వుంది.

20వ శతాబ్దపు సైన్స్-సాంకేతికాల వెలుగులో మార్చబ డిన భారత వ్యవసాయ రంగం, నిజానికి మనకు ఆహార భద్రత కలిగించిందని, ఆ దన్నుతోనే "ఆహార హక్కు" చట్టాన్ని చేశామని గుర్తించాలి. ఆ వ్యవసాయాన్ని హరిత విప్లవ ఫలిత పంటల సాగని నార్మన్ బోర్లాగ్ వంటి వ్యవసాయ శాస్త్రజ్ఞులతోపాటు కొందరు రాజకీయ విశ్లేషకులు మనకు నేర్పారు. ఈ విప్లవ మూల కారకులుగా ప్రొ॥ స్వామినాథన్, సి. సుబ్రమణ్యం, ఇందిరాగాంధీ లనీ విశ్లేషకులు వివరించారు. అయితే హరిత విప్లవ రెండో పార్శ్యం విత్తనాల గుత్తాధిపత్యం, రసాయనాల అదుపులేని వాడకం, మానవ శ్రమ బదులు ప్రవేశించిన యంత్రాల వల్ల కలిగే నష్టాంతరువాతి దశలో బయటపడ్డది. అలానే రసాయనాల వల్ల జరిగే నష్టాంప్రజారోగ్యం, పర్యావరణాలు దిగజారటాంతీవ్ర స్థాయిలో అమెరికా, ఐరోపా దేశాల్లో మాదిరి వెలుగులోకి వచ్చింది. ఆ దశలోనే ఈ సేంద్రియ సేద్యం ముందుకొచ్చింది. భారత దేశంలో ఎందరో వ్యవసాయ, సామాజిక ఉద్యమకారులు దానికి రూపమిచ్చారు. వారిలో డా॥ నమ్మాళ్వార్, భాస్కర్ సావె వంటి వారు ముఖ్యులు. అలాగే రసాయనాలు లేని వ్యవసాయ విధానాల రూపకల్పనలో డా॥ సతీష్ (దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ), డా॥ జి.వి. రామాంజనేయులు (సెంటర్ ఫర్ సస్టెయినబుల్ అగ్రికల్చర్ ) వంటి వారు చొరవ చూపారు. ఈ ధోరణికి చోదకశక్తిగా రెకెల్ కార్సన్, సునీతా నారాయణ్, వందానా శివ వంటి అనేక మంది పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారులు పని చేస్తే, మొసానోబు ఫుకువొకా (జపాన్) వంటి వారు ప్రత్యామ్నా యాల వైపు దృష్టి నిలిపారు. అమెరికా, ఆస్ట్రేలియా, ఐరోపాల్లో కూడా ఎందరో వ్యవసాయాపర్యావరణ రక్షకులు తమ తమ అవగాహనల నేపథ్యంలో ప్రత్యామ్నాయాలను రూపొందిం చారు. ఆ క్రమం లోనే సుభాష్ పాలేకర్ మన ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయం (తన ఆవిష్కరణగా తనే చెప్పుకొని)పై విస్తరణ వ్యాపకం మొదలెట్టారు. గమ్మత్తుగా ఆధునికతకు, నూతన ఆవిష్కరణల ఆచరణకు పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాజకీయ నాయకులు, ఐ.ఎ.ఎస్ అధికారులు, సామాజిక రంగ నిష్ణాతులు దాన్ని (ప్రకృతి వ్యవసాయాన్ని) భుజాన వేసుకొన్నారు. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ సేద్యం లోని కీలక అంశాలైన దేశీయ ఆవు, దేశీయ విత్తనాలు, దేశీయ కషాయాలు - వాటిని ప్రయోజక ప్రచార అంశాలుగా చేసుకొన్నారు. ప్రజాసేవ, ప్రజారోగ్యం, పర్యావరణం మీద కొంత శ్రద్ధ ఉన్న వ్యాపారులు, ఈ ప్రకృతి వ్యవసాయ ప్రచారానికి ఆర్థిక సహకారాన్ని అందించారు. వివిధ అధ్యయన నిపుణుల ద్వారా, ఈ పద్ధతి వల్ల దిగుబడులు పెరిగాయని, రైతులు ఆర్థిక ఇబ్బందుల నుండి బయట పడ్డారని తెలియజేప్పే సర్వేలు చేయించారు. ఇందులో వ్యవసాయాభివృద్ధికి కీలకమైన వ్యవసాయ యూనివర్సిటీ, వ్యవసాయ శాఖల ప్రమేయం లేదు. ఆంధ్రప్రదేశ్ లో దాదాపు 3-4 లక్షల మంది రైతులు ఈ ప్రకృతి వ్యవసాయాన్ని నిర్వహిస్తున్నారని, వాళ్లిచ్చే వ్యవసాయ ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ వ్యవస్థ రూపొందుతుందని ప్రచారం జరుగుతున్నది. దేశంలో సిక్కిం, కేరళ వంటి రాష్ట్రాలు ఈ సేంద్రీయ సాగు పద్ధతులకు ప్రోత్సాహిలిస్తున్నట్లు తెలుస్తున్నది. అలాగే తమిళనాడు ప్రభుత్వం ఈ సేంద్రియ సాగు ప్రత్యేకతలను విలువను అంచనా వేసే నిమిత్తం, తమ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అప్పచెప్పింది. తర్వాత మాత్రమే విస్తరిస్తామని ప్రకటించింది. సేంద్రియ సాగు పద్ధతుల ప్రత్యేకతలను పరిశీలించే పథకాలను, ఆర్థిక కేటాయింపులను దేశంలోని పరిశోధనా సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు నడుపుతున్నాయి. భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐ.సి.ఎ.ఆర్) ఆర్థిక వనరులను, మానవ వనరులను కేటాయించింది. కొన్ని విశ్వవిద్యాలయాలు, ఈ సేంద్రియ సాగుపై డిగ్రీలు, డిప్లమాలు కూడా ఇస్తున్నాయి. అదే విధంగా ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ఈ ప్రత్యామ్నాయాల్ని ప్రోత్సహిస్తున్నది. ఆ క్రమంలో క్యూబా తమకు అనుకూలమైన సేంద్రియ వ్యవసాయాన్ని రూపొందిం చుకోవటాన్ని ఎఫ్.ఐ.ఓ గమనించి ప్రోత్సాహకాలను ప్రకటిం చింది. ఇది పర్యావరణ పరిరక్షణకు, వ్యక్తిసమాజ సమ తుల్యత అభివృద్ధికి కీలక అంశంగా వుందని ప్రశంసించింది. ఇటువంటి కుటుంబ వ్యవసాయం ప్రపంచ అభివృద్ధి లక్ష్యాల్లో ఒక అంశంగా ఉండాలని భావించారు.

## ప్లాస్టిక్ వాడకం నిషేధం పై స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




కోరుట్ల, డిసెంబర్ 02 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ ఆదేశాలతో స్వచ్ఛ -సర్వేక్షన్ 2022 లో భాగంగా గురువారం రోజున ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మున్సిపల్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత మరియు తడి, చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, మరియు 75 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఈ అంశాల పై వ్యాసరచన పోటీ కూడా నిర్వహించి ప్రథమ , ద్వితీయ , తృతీయ బహుమతులను ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ డి. గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్, ప్రభుత్వ బాలికల పాఠశాల హెడ్ మాస్టర్ భూపతి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాలలో ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు



జగిత్యాల, డిసెంబర్ 01( ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని శ్రీ వైష్ణవి డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని ఎన్ ఎస్ ఎస్ మరియు కళాశాల క్యాట్ టీం ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన డా. తాటిపాముల సురేష్ పాల్గొన్నారు. ఎయిడ్స్ పై అవగాహన సదస్సు లో మరియు విద్యార్థులచే మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సురేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎయిడ్స్ పై అవగాహన కలిగిస్తూ ఎయిడ్స్ అత్యంత ప్రమాదకరమైన వ్యాధి అని దానికి మందు లేదని విద్యార్థులు ఎయిడ్స్ పై అవగాహన పెంచుకొని ఇతరులకు అవగాహన కలిగించాలని అన్నారు. ఈనాడు యువత డ్రగ్స్ కు బానిసలుగా మారడం వాటి వినియోగంలో సిరంజీలను స్టెరిలైజ్ చేయకపోవడంతో కూడా ఎయిడ్స్ కు దారితీస్తుందని అన్నారు. ఆనంతరం రక్త దానం చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చెట్టపల్లి సుధాకర్ తోపాటు పలువురు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికుల ను సన్మానించిన మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి




జగిత్యాల, డిసెంబర్, 02 ( ప్రజాపాలన ప్రతినిధి): మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చిర్రం లింగయ్య, పల్లికొండ రాజేష్ పారిశుధ్య విధులలో ఉత్తమ సేవలు అందించినందుకు మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి సన్మానించారు. అనంతరం స్వేటర్స్ బహుమతిగా అందించారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి నెల ఉత్తమ కార్మికులను గుర్తించి సత్కరించడం జరుగునని కావున కార్మికులందరు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించాలని తెలిపారు. వీరి వెంట మున్సిపల్ సానిటరి ఇన్స్పెక్టర్ కిషన్ రావు, అశోక్, రాము మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## కుర్నవల్లి పాఠశాలకు లక్ష రూపాయలు వితరణ..

### దాతలను అభినందించిన ఎమ్మెల్యే సండ్ర..



తల్లాడ, డిసెంబర్ 2 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని కుర్నవల్లి పాఠశాల అభివృద్ధికి ప్రముఖ ఎన్ఆర్ఐ యన్నం శ్రీనివాస్ రెడ్డి లక్ష రూపాయలను వితరణగా అందించారు. వీటిని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేతులమీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అయిలూరి లక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం దాతలను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఐలూరి ప్రదీప్ రెడ్డి, ఎంపీటీసీ అన్నం కళావతి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు దుగ్గిదేవర వెంకట లాల్, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, టి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహన్ రెడ్డి, ఎంఈఓ దామోదర్ ప్రసాద్, దిరిశాల దాసు రావు, పోతురాజు వెంకటయ్య, ప్రధానోపాధ్యాయుడు శీలం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## బాంచన్ కాళ్ళు మొక్కుత..పని చేసి పెట్టండి సారూ..!



వికారాబాద్ బ్యూరో 02 డిసెంబర్ ప్రజాపాలన : ధనం మూలం ఇదమ్ జగత్ అక్షరాలా కళ్ళకు అగుపించిన దృశ్యం. సామాన్య ప్రజలు తమ పనులు చేసుకోడానికి ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే వారికి తగిన ఆదరణ కరువు. తెల్లని బట్టలు వేసుకొని టీక్ టాక్ గా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన వారికి అతిథి మర్యాదలు దండిగా అందుతాయి. కూర్చోడానికి తాను కూర్చున్న కుర్చీని సైతం ఇస్తారు. అదే సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే మాత్రం కుర్చీ మాట దేవుడెరుగు, కనీసం పలకరించిన పాపానపోరు. చట్టాలు ఎన్ని వచ్చినా అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. కొందరు అధికారులు సామాన్య ప్రజలను ఎప్పుడు చిన్నచూపు చూస్తూ ఉంటారు. ప్రజలు ఏదైనా అవసరం వచ్చి అధికారుల దగ్గరకు వస్తే వారిని పట్టించుకోకుండా, దురుసుగా ప్రవర్తించే అధికార్నులు సైతం ఉన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో మంగళవారం అలాంటి ఘటనే పునరావృతం అయింది. లోన్ కోసం వచ్చిన మహిళను అధికారులు కింద కూర్చోబెట్టి లోన్ దరఖాస్తు ఫారాలను చెక్ చేయడం విడ్డూరం. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్ (మున్సిపల్ చైర్ పర్సన్ సొంత వార్డు) కాలనీకి చెందిన సలీమా బేగం మున్సిపల్ కార్యాలయంలో ఉన్న మెప్మా ఆఫీస్ లో లోన్ మంజూరు చేసుకునే నిమిత్తం వెళ్ళింది. సలీమా బేగం లోన్ కోసం తెచ్చిన దరఖాస్తు ఫారాలను చెక్ చేస్తూ సలీమా బేగంను నేల పైన కూర్చోబెట్టి ఫారాలను మెప్మా పీడీ ప్రాజెక్టు డైరెక్టర్ రవి కుమార్ తనిఖీ చేస్తున్నారు. దీనిని చూసిన పలువురు సామాన్య ప్రజలకు మర్యాదనివ్వడం లేదని గుసగుసలాడుకున్నారు. సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే అధికారులు మర్యాద పూర్వకంగా పలకరించి వారి పనులు చేసి పంపాలని అంటున్నారు. అధికారులకు ఇలాంటి గర్వం ఉండొద్దని అంటున్నారు. ఈ విషయమే మెప్మా పీడీ డైరెక్టర్ రవి కుమార్ ను వివరణ కోరగా తమ కార్యాలయంలో కుర్చీలు లేకపోవడంతో కింద కూర్చోవడం జరిగిందని తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యల కొరకు తాసిల్దార్ కు వినతి పత్రం




బోనకల్, నవంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి: దేశవ్యాప్త భవన నిర్మాణ కార్మికుల సమ్మెలో భాగంగా ఈరోజు బోనకల్ మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల 1996 కేంద్ర చట్టాన్ని మరియు 1979 వలస కార్మికుల చట్టాన్ని రక్షించుకోవడానికి వెల్ఫేర్ బోర్డ్ లో పెండింగ్ లో ఉన్న 36 వేల కేసులు పరిష్కరించాలని అడ్డాలకు స్థలాలు కేటాయించి మరుగుదొడ్లు,మంచినీటి సౌకర్యం కల్పించాలని 60 సంవత్సరాలు నిండిన భవన కార్మికులకు ఆరు వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని,ప్రమాద భీమా నష్టపరిహారాన్ని ఆరు నుంచి పది లక్షలకు పెంచాలని, అలాగే సాధారణ మరణాన్ని లక్షలు ఐదు లక్షలకు, ప్రసూతి కానుక మరియు వివాహం ఒక లక్ష రూపాయలకు , తదితర డిమాండ్లతో ఈరోజు ప్రదర్శన చేసి తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన 44 చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ లనుతెచ్చి కార్మికుల పొట్ట కొట్టి కార్పొరేట్లకు అనుకూలంగా ప్రవర్తించే విధంగా ఉన్న ఈ చట్టాలను వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో 36 వేల కేసులు పెండింగ్లో ఉన్నాయి వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర మల్లికార్జున్ బోనకల్ మండల కార్యదర్శి బోయినపల్లి వీరబాబు, ఎస్.కె ఖాదర్ బాబా (బుజ్జి) మీరా ,గోవిందు ,గోవర్ధన్ మరియు మండలంలోని భవన నిర్మాణ కార్మికులు మరియు ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు, ట్రాన్స్ పోర్టు పేరుతో బస్తాలను ఆలస్యం చేయవద్దు..



తల్లాడ, డిసెంబర్ 2 (ప్రజాపాలన న్యూస్):ధాన్యం కొనుగోలు, ట్రాన్స్ పోర్టు పేరుతో రైతులకు ఇవ్వాల్సిన గోనే బస్తాలను ఆలస్యం చేయవద్దని ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని అంజనాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూర్చుని వడ్లను పట్టుకొని తేమశాతాన్ని గమనించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న రైతులు తమకు ఇప్పటివరకు అధికారులు ఇవ్వలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే కలెక్టర్ గౌతమ్ అసిస్టెంట్ కలెక్టర్, జేడీఏలను పిలిచి ఇప్పటివరకు బస్తాలను రైతులకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కొనుగోలు చేసిన తర్వాత ట్రాన్స్ పోర్టు వెళ్లేటప్పుడు ఇద్దామని వారు చెప్పారు. దీంతో ఆగ్రహించిన కలెక్టర్ రేపు, ఎల్లుండి ఇస్తామని కాలయాపన చేయొద్దని, ఆలస్యం చేయడానికి ఏమైనా సమస్య ఉందని అన్నారు. రైతులకు సాయంత్రానికల్లా బస్తాలను ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా తేమశాతాన్ని వడ్ల అడుగుభాగాన్ని ఉదయాన్నే చూడవద్దని, మధ్యాహ్నం టైంలో చూడాలని తెలిపారు. వడ్లు అడుగుభాగంలో తేమ శాతం ఎక్కువగా, పైభాగంలో తేమశాతం తక్కువగా ఉంటాయని, ఈ విషయాన్ని రైతులకు చెబితే వారు సరి చేసుకుంటారని తెలిపారు. తొలుత తల్లాడ మేజర్ పంచాయతీలోని నర్సరీని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పలువురు అధికారులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అసిస్టెంట్ కలెక్టర్ మధుసూదన్, జె డి ఎ విజయలక్ష్మి, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో రవీంద్రారెడ్డి, వ్యవసాయ అధికారి తాజుద్దీన్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## మద్యం మత్తులో డ్రైవర్ .. రోడ్డు పాలైన రేషన్ బియ్యం



తల్లాడ, డిసెంబర్ 2 :ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలోని డాంబర్ మిల్లు దగ్గర వైరా మండలంలోని తాటిపూడి గ్రామం నుంచి రేషన్ బియ్యం లోడుతో వెళ్తున్న లారీ డ్రైవర్ మద్యం మత్తులో నిర్లక్ష్యంగా లారీని నిర్లక్ష్యంగా నడపడంతో రేషన్ బియ్యం రోడ్డు పోలయ్యాయి వైరా లో మద్యం సేవించి తల్లాడ వచ్చిన తర్వాత మరలా మద్యం సేవించి హెూటల్లో భోజనం చేసి రంగం బంజర వెళ్తుండగా డాంబర్ ప్లాంట్ వద్ద వాహనాన్ని అధిగమించి పోయి అటు ఇటు నిర్లక్ష్యంగా నడపడంతో బియ్యం బస్తాలు రోడ్డు పాలయ్యాయి. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. వాహనదారులు ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పాలు అయ్యారు. కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తున్న ఎస్ఐ ఎం. సురేష్ విషయం తెలుసుకొని డ్రైవర్ ని ప్రశ్నించి మద్యం సేవించి ఉన్నాడు అని నిర్లక్ష్యంగా వాహనం నడిపి నడిపారని డ్రైవర్ పై చర్య తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఏకశిలా సాయి మందిరంలో ప్రత్యేక పూజలు




ఇబ్రహీంపట్నం డిసెంబర్ 2ప్రజాపాలన ప్రతినిధి :కార్తీకమాసం పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం సత్యనారాయణ గుట్టపై వెలసిన ఏకశిలా సాయినాథ మందిరం లో అంగరంగ వైభవంగా గురువారం ప్రత్యేక పూజల నిర్వహణ జరిగింది. అధిక సంఖ్యలో సాయి భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సోలిపేట రామచంద్రారెడ్డి దంపతులు మరియు అందోజు రమేష్ చారి దంపతుల ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించడం జరిగిందని ఆలయ చైర్మన్ మడుపు శ్రీ రమ్య వేణుగోపాలరావు తెలియజేశారు. జనవరి నుండి నిత్యాన్నదానం, అభిషేక, అర్చన లకు సంవత్సర చందాదారులుగా చేరాలని తెలిపారు. సంవత్సరం మొత్తంలో ప్రతి గురువారం చందాదారుల గోత్రనామాలతో సహా అర్చన, అభిషేకాలు అన్నదాన ప్రభువుల పేరుని ప్రకటిస్తామని ఆయన తెలిపారు. 200 మందికి పైగా భక్తులు పాల్గొని సాయినాధుని దర్శించుకున్నారని ఆలయ చైర్మన్ తెలిపారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన సింగిల్ విండో చైర్మన్

కొడిమ్యాల డిసెంబర్ 02 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు నాచుపల్లి. రామకృష్ణాపూర్. కొండాపూర్ గ్రామాలలో సింగిల్ విండో ద్వారా నిర్వహించబడుతున్న పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొడిమ్యాల సింగిల్విండో చైర్మన్ సందర్శించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ రాజనర్సింగ రావు రైతులతో మాట్లాడారు .సాధ్యమైనంత తొందరగా తూకం వేసి తూకం వేసిన బస్తాలను రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంట ఆయా గ్రామాల సర్పంచులు. సింగిల్విండో డైరెక్టర్లు. సీఈఓ గంగాధర్. రైతులు. పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ పై వ్యాటును రాష్ట్ర ప్రభుత్వం తగ్గించాలి: కొల్లు బాలరాజు



మేడిపల్లి, డిసెంబర్ 27 (ప్రజాపాలన ప్రతినిధి) :పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తగ్గించాలని మేడ్చల్ అర్బన్ జిల్లా
బీజేపీ ఓబీసీ మోర్చా అదికారప్రతినిధి కొల్లు బాలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఉప్పల్ ఆధ్వర్యంలో 4వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు ఉప్పల్ క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలపై పెట్రోల్, డీజిల్ పై వ్యాటును తగ్గించకుండా అధిక భారాన్ని వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఖండిస్తూ 4 తేదీన చేపట్టే నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మరియు బీజేపీ రాష్ట్ర, జిల్లా సీనియర్ నాయకులు, ఓబీసీ మోర్చా, బిజెవైయం మహిళా మోర్చా, దళిత మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేది 2ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ లో టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మా శివ కుమార్ మంగమ్మ గార్ల తనయుడు యశ్వంత్ జన్మదినం రోజున అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు లిమగ్రి నిరంజన్ రెడ్డిలి గారు, ప్రొఫెసర్ కోదండ రామ్ %ంఱతీ% గారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులను సన్మానించిన కొత్త కుర్మా దంపతులు, జన్మదినం సందర్భంగా యశ్వంత్ ను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో నాయకులు పండాల శంకర్ గౌడ్,పాండు రంగా రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు %వీచీ=% యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు,బంధు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బేగంపేటలో 'క్లబ్ టాలీవుడ్' పబ్ ప్రారంభం



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :సువిశాలమైన స్థలంలో, కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా బేగంపేటలోని కంట్రీ క్లబ్ ఆవరణలో 'క్లబ్ టాలీవుడ్' పేరుతో రూపొందించిన నూతన పబ్ ను ప్రముఖ మోడల్స్ ప్రారంభింపజేసినట్లు పబ్ నిర్వాహకుడు రాము తెలిపారు. సినిమా షూటింగ్ లకు అనుకూలంగా, ఐటీ ఉద్యోగులు, పలు సంస్థలు ఈవెంట్స్, కిట్టీ పార్టీలు, పుట్టినరోజు వేడుకలు చేసుకునేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రతీ రోజు రక రకాల డీజే నైట్స్ ఏర్పాట్లు చేస్తున్నట్లు, డిజే నిర్వహణలో ఎంతో అనుభవం కలిగిన వారితో లైవ్ బ్యాండ్ మ్యూజిక్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 25 రకాల కాక్ టైల్స్ అనుభవంగల చెఫ్ లచే రుచికరమైన వెజ్, నాన్వెజ్ వంటకాలు అందుబాటులో ఉంటాయన్నారు.

## తన్నీరు అన్నపూర్ణమ్మ కు నివాళులు



మధిరడిసెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి : మధిర పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ తన్నీరు రామకృష్ణ, కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వర రావు అమ్మ తన్నీరు అన్నపూర్ణమ్మ ఇటీవల కాలంలో చనిపోయినారు అన్నపూర్ణమ్మరి దశదిన కర్మ కు హాజరై ప్రముఖులు నాయకులుఅన్నపూర్ణమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే ఉదయభానుసీనియర్ జర్నలిస్ట్ జీవి, శ్రీధర్, సుధీర్, గణేష్, అరుణ్, అర్జున్, చిన్న బాబు . శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకులు రావూర్న శ్రీనివాస్ కనుమూరు వెంకటేశ్వరావు మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు కృష్ణ ప్రసాద్ మొండితోక జయకర్ సుధాకర్ అద్దేవిధంగా నివాళులర్పించిన అప్పారావు నరసింహమూర్తి నరసింహారావు ప్రసాద్ కోటా రాంబాబు హరీష్ రామకృష్ణ తన్నీరు జయమ్మ

# నెలాఖరు నాటికి 100 శాతం వాక్సినేషన్ పూర్తి చేయాలి

## విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వికారాబాద్ బ్యూరో 02 డిసెంబర్ ప్రజాపాలన : ఈ నెలాఖరు నాటికి 100 శాతం వాక్సినేషన్ సాధించుటకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. గురువారం వికారాబాద్ జిల్లా డి పి ఆర్సి భవనంలో కోవిడ్ వాక్సినేషన్, ఒమిక్రాన్ వేరియంట్ పై జరిగిన సమీక్ష సమావేశంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి %వ% అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాస్క్ ధరించడం, వ్యాక్సిన్ వేసుకోవడం, భౌతిక దూరం పాటించటం వంటి కరోనా నియంత్రణ చర్యలను ప్రజలు కొనసాగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. కరోన పైన ఆందోళన పడవద్దని అపోహలు, దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని హితవు పలికారు.

సంపూర్ణ వ్యాక్సినేషన్ లక్ష్యం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఒమిక్రాన్ వేరియంట్ పై పోరుకు రాష్ట్ర,జిల్లా వైద్య శాఖ సన్నద్ధం కావాలని సూచించారు. దేశంలో ఇప్పటివరకు ఎలాంటి నూతన వేరియంట్ కేసులు నమోదు కాలేదని గుర్తు చేశారు.

వాక్సినేషన్ వేసుకోకుండా వెనుకంజ వేస్తున్న ప్రజలను మరింత చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులను వాక్సినేషన్ లో భాగస్వాములు చేయాలని వివరించారు. మొదటి,రెండవ విడతలో కోవిడ్ పై బాగా పనిచేసిన వైద్య రంగం సిబ్బందితో పాటు రెవెన్యూ, పంచాయతీ రాజ్, మునిసిపల్, పోలీస్ వారికి అభినందనలు తెలిపారు. వికారాబాద్ జిల్లాలో రెండవ డోస్ ను ప్రత్యేక క్యాంప్ ల ద్వారా వేగం పెంచాలని సూచించారు.

తక్కువ వాక్సినేషన్ ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని స్పష్టం చేశారు. వాక్సిన్ పై అపోహలు వీడాలి, రెండు డోసులు వేసుకుంటే కరోనా రాదని వచ్చిన ప్రమాదం ఉండదని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చే వారికి కోవిడ్ టెస్టులు చేయాలని చెప్పారు. వలస కార్మికులకు తప్పనిసరిగా గుర్తించి వాక్సిన్ వేయాలన్నారు. విద్యాలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు,అధికారులు పాఠశాలలు సందర్శించాలని సూచించారు. ముందు ప్రజాప్రతినిధులు అందరూ వాక్సిన్ వేసుకొని ప్రజలలో స్ఫూర్తిని నింపి అవగాహన కల్పించారు.

ఆస్పత్రులు, బెడ్లు,ఇతర వివరాలు నిత్యం సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు డిసెంబర్ నెలాఖరుకు కొవిడ్ వ్యాక్సినేషన్ రెండు డోసులను 100 శాతం సాధించుటకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. కరోనా కట్టడి, వ్యాక్సినేషన్ పై ముఖ్యమంత్రి నియమించిన క్యాబినెట్ సబ్ కమిటీ నిరంతరం రాష్ట్రంలో ని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని,అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీ ,మున్సిపల్ , విద్య, ఆరోగ్యం సహా అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటు లక్ష్యాన్ని చేరాలన్నారు. గ్రామాల్లో సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,ఆశ వర్కర్లు,ఏ ఎన్ ఎం లు,అంగన్ వాడి కార్యకర్తలు, సమన్వయం తో పని చేయాలన్నారు.తక్కువ వాక్సినేషన్ నమోదు అయిన పి హెచ్ సి లపై జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి,ఆయా సెంటర్ లను సందర్శించాలన్నారు.వాక్సిన్ పై అపోహలు విడనాడాలని రెండు డోసులు వేసుకుంటే కరోనా రాదని,వచ్చిన ప్రమాదం ఉండదని మంత్రి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఒమైక్రాన్ వేరియంట్, వ్యాక్సినేషన్ పై జిల్లాల వారీగా గౌరవ ముఖ్యమంత్రి సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. ఒమైక్రాన్ ను అరికట్టుటకు వ్యాక్సిన్ తో పాటు, ప్రజలు తప్పని సరిగా మాస్క్ దరించడం, కొవిడ్ నిబంధనలను పాటించడమే ఏకైక మార్గం అని తెలిపారు. వాక్సినేషన్ ప్రక్రియలో దేశంలోని అనేక ఇతర రాష్ట్రాల కన్నా తెలంగాణ ముందువరుసలో ఉందని,మరింత బాగా పని చేసి పూర్తి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో డిసెంబర్ నాటికి 100 శాతం వ్యాక్సినేషన్ లక్ష్యాలను సాధించుటకు ఆవాసాలు , వార్డులు , సబ్ సెంటర్లు, మున్సిపాలిటీలు , మండలాలు వారీగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు.వైద్య, ఆరోగ్య శాఖలో క్షేత్రస్థాయి లో వసతులు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగా ఏరియా ఆసుపత్రుల అప్ గ్రేడేషన్ , రేడియాలజీ ల్యాబ్ లు , పాథాలజీ ల్యాబ్ , ఆర్.టి.పి.సి.ఆర్ సెంటర్లు ఏర్పాటుకు అనువైన స్థలాలు గుర్తించి ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. పాఠశాలలు, కళాశాలలు , వసతి గృహాలలో కోవిడ్ నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైన చోట విద్య సంస్థలలో వ్యాక్సినేషన్ శిబిరాలు ఏర్పాటు చేసి 100 శాతం లక్ష్యాలను సాధించాలని అధికారులకు సూచించారు. పాఠశాలలలో పనిచేస్తున్న టీచింగ్ , నాన్ టీచింగ్ స్టాఫ్ లో 90 శాతం వ్యాక్సినేషన్ జరిగినట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ సునీతా రెడ్డి గారు,కలెక్టర్ నిఖిల గారు,ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్ గారు,కాలే యాదయ్య గారు, కొప్పుల మహేష్ రెడ్డి గారు, పైలట్ రోహిత్ రెడ్డి గారు,రాష్ట్ర విద్యా మౌళిక సదుపాయాల సంస్థ చైర్మన్ నాగేందర్ గౌడ్ గారు,జడ్పీ వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్ గారు,డిసీసీబీ,డిసిఎంఎస్,జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్లు మనోహర్ రెడ్డి గారు, కృష్ణారెడ్డి గారు,మురళి కృష్ణ గారు,అడిషనల్ కలెక్టర్లు మోతిలాల్ గారు,చంద్రయ్య గారు,జిల్లా వైద్యాధికారి తుకారం గారు,విద్యాధికారి రేణుక గారు,ఆయా మండలాల ఎంపీపీ,జడ్పీటీసీ లు,మునిసిపల్ చైర్మన్లు, ఎంపీడిఓలు,తహశీల్దార్లు పాల్గొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పై అవగాహన కల్పించిన సర్పంచ్



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 2ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం చర్లపాటేల్ గూడ గ్రామంలోని అంగన్ వాడి 2 లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం, పోషణ అభియాన్ కన్వర్జెన్స్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి చర్లపటేల్ గూడ సర్పంచ్ కంబాలపల్లి గీత రాం రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో 0– 5 ఏండ్లలోపు కొంతమంది చిన్నారులు ఉన్నారని, వారిలో బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి వారికి మంచి పౌష్టికాహారం అందిం చాలన్నారు. ఇంటింటికి అంగన్‌వాడీ కార్యకర్తలు వెళ్లి బలహీనంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నారా అని సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు. రక్తహీనతతో ఉన్న మహిళలు, కిశోర బాలికలకు వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు బాలికల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు పోషన్ అభియాన్ లో గర్భిణీలకు ఆరోగ్యరక్షణ, రక్తహీనత నివారణ, పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ, పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. మొదట సమృద్ధి పర్యవేక్షణ (గ్రోత్ మానిటరింగ్) 0–6 ఏండ్లలోపు పిల్లల బరువు తూకడం జరిగింది. వారిలో లోపపోషణ పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనత, బరువు తూకడం, అదనపు పోషణ ఆహారం, తల్లిపాల ఆవశ్యకత, టీకాలపై అవగాహన కల్పించాలనే లక్ష్యాలపై సమన్వయంతో సమాజం బాగు కోసం పని చేసినట్టయితే బలమైన భారత్ ఆరోగ్య తెలంగాణ అనే స్వప్నం నెరవేరుతుందని సర్పంచ్ గీత తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సంతోష, మంగమ్మ , ఎం పి హెచ్ ఏ ఫరీదా బేగం, సిస్టర్ శైలజ, ఆశా వర్కర్లు జయమ్మ, కవిత, వార్డు మెంబర్లు నిర్మల, శేఖర్ ,లావణ్య ఉన్నారు. అంగన్వాడి 1 లో బాలింతలు 9, గర్భిణీలు 8, అంగన్వాడి 2 లో బాలింతలు 8, గర్భిణీ 8 అంగన్వాడీకి వచ్చే బాలలు సంఖ్య 15 మంది. గ్రామంలో అదేవిధంగా 100 శాతం కోవిడ్ నివారణ టీకాలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

## దశ దినకర్మ కార్యక్రమంలో.. పాల్గొన్న పలు కాంగ్రెస్ నాయకులు




మధిర డిసెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లినీలం వెంకటేశ్వరరావు అమ్మ నీలం వీరమ్మ లి ఇటీవల చనిపోయినారు లినీలం వీరమ్మ లి దశ దిన కర్మ కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిసూరం శెట్టి కిషోర్,లి మండల ఎస్సీసెల్ అధ్యక్షులు లిదారా బాలరాజులి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లిఅద్దంకి రవి కుమార్‌లి, మండల బిసి సెల్ అధ్యక్షులు లిచిలువేరు బుచ్చి రామయ్యలి, మాజీ సర్పంచ్ లికర్నాటి రామారావులి, మధిర పట్టణ బిసి సెల్ అధ్యక్షులు లిబిత్రా ఉద్దండ య్యలి. తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.మున్సిపాలిటీ లోపరిధిలో పదో వార్డు మధిర పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ లితన్నీరు రామకృష్ణ అమ్మ తన్నీరు అన్నపూర్ణమ్మ లి ఇటీవల కాలంలో చనిపోయినారు లిఅన్నపూర్ణమ్మ దశదిన కర్మ కు హాజరై అన్నపూర్ణమ్మలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు లిసూరం శెట్టి కిషోర్‌లి మధిర ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లిదారా బాలరాజులి మాజీ సర్పంచ్ లికర్ణాటిరామారావులి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లిఅద్దంకి రవి కుమార్‌లి మండల బిసి సెల్ అధ్యక్షులు లిచిలువేరు బుచ్చి రామయ్య

## ఘనంగా ఈశ్వరీబాయి 103 వ జయంతి వేడుకలు



హైదరాబాద్ 1 డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: ఈశ్వరీ బాయి 103 వ జయంతి వేడుకల్లో పాల్గొన్నా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య. బుధవారం నాడు రవీంద్రభారతి నందు జరిగిన మాజీ శాసన సభ్యురాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమ నాయకురాలు శ్రీమతి జెట్టి ఈశ్వరీ బాయి 103 వ జయంతి వేడుకల్లో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రవి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దివ్య షిరిడి సాయిబాబా మందిరము నందు సాయి ప్రసాదం అన్నదానం వితరణ



మధిర డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి : , మధిర మున్సిపాలిటీ¯ పరిధిలోశ్రీ దివ్య షిర్డీ సాయిబాబా దేవాలయం మందిరము నందు సాయి ప్రసాదం దాత లు సహకారంతో దాటచావా బేబీ, మోహన్ కుమార్‌లి వేముల అనంతరావు, కల్పన, కుమారుడు సాయి గోపాల్ ,కుమార్తె సాయి జూహితలిఏపూరి బద్రి ప్రసాద్, సంపూర్ణ, తులసి కొలగాని శ్రీనివాసరావు కళావతి, ప్రణతిలి చట్టు సీతారామయ్య, దుర్గాదేవి గోనల సీతారామయ్య, రాధాలిగంగిశెట్టి సుధా శ్రీనివాస్, ఉమాదేవిలిఈ దాతల సహకారంతో ప్రతి గురువారం రోజున బాబా గుడి దగ్గరఅన్న ప్రసాదం వితరణ చేసినారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ కార్తీకమాసంలో గురువారం బాబా సన్నిధిలో అన్నదానం చేయటం అన్నదానం చేయడం వల్ల అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పేదలకు సాయి సన్నిధిలో అన్నదానం చేయడం వల్ల సాయి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని కోరుకుందాంఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీ దివ్య షిరిడి సాయిబాబా భక్తులు మైలవరపు రాము, సత్యవతి చే అన్నదాన వితరణ చేసినారు మరియు కమిటీ సభ్యులు, ఆచార్యులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: సీఐ రవీందర్



కాగజనగర్, డిసెంబర్ 2 ,ప్రజా పాలన, ప్రతినిధి: కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ ,కాగజ్ నగర్ పట్టణంలో స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో వాహనాల తనిఖీలో భాగంగా గా వాహనదారులకు పట్టణ సీఐ రవీందర్ అవగాహన కల్పించారు. సీఐ రవీందర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని ఆయన తెలిపారు. ప్రతి వాహనదారుడు వాహన సంబధిత ధృవ పత్రాలను వెంట ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని ద్విచక్ర వాహనాలు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని త్రిబుల్ రైడింగ్ చేయరాదని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని అన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పట్టణ సీఐ రవీందర్ వెంట పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్మికుడి కుటుంబానికి అండగా ఎమ్మెల్యే



కాగజ్ నగర్, డిసెంబర్ 2,ప్రజా పాలన,ప్రతినిధి : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో గల ఎస్పీఎం పేపర్ మిల్ లో ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందిన అందెల్లి గ్రామానికి చెందిన గ్యార మోహన్ రావు కుటుంబానికి అండగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప నిలిచారు. ఈ రోజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వారి పిల్లల చదువు బాధ్యత కూడా తీసుకుంటానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.

## పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేది 2ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి అధ్యక్షతన గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగింది. అనంతరం వాటర్ ప్లాంట్ ఆవరణలో సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామ్ రెడ్డి సొంత నిధులతో పల్లె దవాఖాన నిర్మాణం మరియు పార్కుస్థలం లో పశు వైద్యశాల నిర్మాణం కొరకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ కృపేష్ మరియు ఎంపీడీవో మహేష్ , వార్డు సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద నరసింహారెడ్డి , వార్డు సభ్యులు పద్మమ్మ, శ్రీ వేణి, లలిత, శశిరేఖ, కో ఆప్షన్ సభ్యులు గోపాల్ సురేందర్ రెడ్డి, కార్యదర్శి రిషిక నేత, కారోబార్ నరసింహ్మా పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## బాల్యం

**మా ఇల్లు:**

500 గజాల స్థలంలో మాకు ఒక ఇల్లు, మా మామకొక ఇల్లు. రెండూ సమానంగా ఉండేవి. మాది పాత ఇల్లు, మా మామది కొత్త ఇల్లు. కొత్త ఇల్లు మా నాన్న కట్టింది. ఇంటికి పెద్ద కొడుకు పడమటి దిక్కున ఉండాలని పెద్దలు భావించారు. అలా పాత ఇల్లు మాకు వచ్చింది. కొత్త ఇల్లు మా మామకు వచ్చింది. అందుకు నష్టపరిహారంగా వందరూపాయలు మాకు ఇచ్చారట. మాది తొమ్మిది గజాల ఇల్లు. రెండిండ్ల వాకిలి 30 గజాల పొడువు వుండేది. పడమటి దిక్కున మా ఇంటి వాకిట్లోనుండి మా మామ పడుగును సరిచేసేవాడు. గంజితో సరిచేయడానికి అంత పొడుగైన వాకిలి. రోజు ఊడవడం, వారానికి రెండుసార్లు మా అత్త, మా అమ్మ ఎవరి వాకిట్లో వాళ్ళు పేడనీళ్లు అలుకు చల్లే వాళ్లు. ఇల్లు వారానికి రెండు సార్లు ఎర్రమట్టితో అలికేవాళ్ళు. ఆముదపు దీపం, కిరోసిన్ దీపంతో రాత్రి గడిచేది. తొమ్మిది గజాల ఇంటిలో ఆరు గజాల అరుగు, ఆ తరువాత పెద్ద గది. అందులో మగ్గం గుంట. పడుగు చాపడానికి మిగతా స్థలం. దాన్ని ఆనుకుని మూడు గజాల గది, రెండు గజాల వెడల్పు చిన్న గది. ఒక చూరు అంచున సాయిమాను (వంటశాల). సాయిమాను (వంటశాల)లో వుండి అన్ని గదులు కొంతకాలం కిరాయికు ఇచ్చాము. నెల కిరాయి మూడు రూపాయలు. ఐదు రూపాయలు, పది రూపాయలు. ఈ పద్ధతిలలో ఉండేది. పెద్ద గదుల్లో వుండి మిగతా మూడు గదులు కిరాయికి ఇచ్చాము. మా ఇంటి గోడలు రెండు అడుగుల మందంతో కట్టిన మట్టి గోడలు. అటక కోసం దూలాలు వుండేవి. దూలాల పైన రీపర్ బద్ద కొట్టి పైన మట్టిపూత పెట్టే వాళ్లు. తూర్పున రెండు ఇళ్ళ తర్వాత ఖాళీ స్థలం ఉంటుంది. ఆ ఖాళీ స్థలంలో రెండు తుమ్మచెట్లు, ఒక మేడిచెట్టు. ఒక కొప్పడి (బొప్పాయి) చెట్టు ఉండేవి. చిన్న ముండ్ల పొరకలకు కూరగాయల తీగలు పారేవి. తూర్పున గల బావివద్ద ఖాళీ స్థలంలో మా తాత అప్పుడప్పుడు ముళ్ళ పొరకలు కొట్టేసి పొగాకు, చామగడ్డ, అల్లం, కూరగాయలు పండించేవాడు. స్నానం చేసిన నీళ్ళతో అవి పండేవి. వాకిలి పొడుగుతా పందిరి వుండేది. వర్షాకాలంలో పందిరి గుంజల పాదులో విత్తనాలు వేసి పందిరికి పాకించి కూరగాయలు పండించేవాళ్ళు. బీరపువ్వులు, సొరకాయ పువ్వులు చాలా అందంగా విరగబూసేవి. మల్లెతీగ కూడా పారుతూ సువాసనలు ఈనుతుండేవి. చిక్కుడు తీగ వేసవి కాలం దాకా కాయలిస్తుండేవి. పచ్చకాకర కాయలు మా పక్క ఖాళీ స్థలంలో నిరంతరం కాస్తూనే వుండేవి. పక్క ఖాళీ స్థలంలో సర్కారు తుమ్మ అని పిలిచే హైబ్రీడ్ తుమ్మ చెట్లు విపరీతంగా పెరిగేవి. పల్లేరుగాయల చెట్లు సందులేకుండా నాలుగు ఎకరాల ఖాళీ స్థలంలో పెరుగుతూ పోయేవి. ఆ ఖాళీ స్థలంలోకి చెట్ల మధ్య చాటు చేసుకొని కాలకృత్యాల కోసం వెళ్లే వాళ్లు. చెప్పులు లేకుండా వెళ్ళడం వల్ల కాళ్ళకు, బట్టలకు పల్లేరు ముళ్లు, ఉత్తరేణి ముల్లు గీరుకుపోవడం నిత్యకృత్యం. ఖాళీ స్థలం వుండడంతో చాలామంది అటువేపు కాలకృత్యాల కోసం వచ్చే వాళ్ళు. బక్కెట్టుతో మలాన్ని ఎత్తుకొచ్చే వాళ్లు ఆ ఖాళీ స్థలానికి దూరంగా దాన్ని కుమ్మరించే వాళ్లు. దానికోసం పందులు గుంపులు గుంపులుగా వచ్చేవి. అవి ఇంటి చుట్టూతా కూడా తిరిగేవి. పందులు పెంచే ఎరుకల వాళ్లు పందుల కోసం మా ఇళ్ల వాళ్లతో స్నేహంగా, గౌరవంగా వుంటూ పందులను కొట్టకుండా బతిమాలేవారు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# అంగరంగ వైభవంగా వరుణార్చన, అభిషేక మహా హొమం







ఇబ్రహీంపట్నం డిసెంబర్ 1ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు ఒడ్డున బుధవారం నాడు వరుణఅర్చన, అభిషేక హొమం వేదమంత్రాల సాక్షిగా అంగరంగ వైభవంగా స్థానిక శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి దంపతులు, జరిపించారు. అభిషేక హొమానికి కి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు . ఈ సందర్భంగా గా సబితమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రజల కోసం పాటుపడే మహొన్నతమైన వ్యక్తిని, గతంలో పది సంవత్సరాల క్రితం ఆయన ఎమ్మెల్యేగా ఉండి కూడా పాదయాత్ర చేసి, చెరువులో వరుణయాగం చేయడం జరిగిందని, దాని ఫలితంగా ఇన్ని సంవత్సరాలకు చెరువు నిండడం తో పాటు, చుట్టుపక్కల గ్రామాలల్లో మరియు మన జిల్లా,రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసాయాని , దీంతో ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్నారని అన్నారు. ఆ వరుణదేవుడు కరుణించి, మన ఎమ్మెల్యే కోరిక తీరడంతో తిరిగి వరుణార్చన, అభిషేక హొమం తలపెట్టడం చాలా పుణ్యకార్యమని, దీనివల్ల మన ప్రాంతాల్లోని ప్రజలు కూడా సుఖ సంతోషాలతో ఉంటారని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వరుణ యాగం చేయడం వల్ల వర్షాలు రావడంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండడం వల్ల తనకెంతో ఆనందాన్నిచ్చిందని అందుకే తిరిగి ఇప్పుడు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్చన అభిషేక హొమానికి ప్రజలు భారీగా తరలివచ్చారు . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, తెరాస రాష్ట్ర నాయకులు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి దంపతులు, ఆర్డీవో వెంకటాచారి, ఏసీబీ బాలకృష్ణారెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, నియోజకవర్గంలోని మున్సిపల్ పాలకవర్గం, జెడ్పీటీ సీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, తెరాస యువజన్, విద్యార్థి విభాగం, నాయకులు అధ్యక్ష కార్యదర్శులు, జెర్కొని రాజు, టిఆర్ఎస్వి అధ్యక్షులు నిట్టు జగదీష్ , తెరాస పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, తెరాస మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ జిల్లా పరిషత్ పాఠశాల నూతన కమిటీ ఎన్నిక ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.శివకుమార్



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 2 ప్రజాపాలన ప్రతినిధి :గురువారం రోజు కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అబ్దుల్లాపూర్ మెట్ మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి, అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పి. శివకుమార్ మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలో ని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని వారు విద్యార్థులకు తెలియచేసారు. అంతేకాకుండా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాలు సరియైన మెనూ ప్రకారం లేవని, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండటం లేవని, అంతేకాకుండా పాఠశాల పరిసరాలను శుభ్రం చేయడానికి స్వీపర్లు రావడం లేదని విద్యార్థులు తెలియచేశారని అన్నారు. ప్రభుత్వం నుండి పాఠశాల అభివృద్ధికి సరియైన నిధులు రాకపోవడం వలన విద్యార్థులకు సరిపడా బెంచిలు, శానిటేషన్ పరికరాలు లేవని, దీనివల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నూతన కమిటీ : అధ్యక్షుడు ఎస్. సాయికుమార్, డి.సాయి కిరణ్ (సెక్రెటరీ),ఉపాధ్యక్షుడు వి.వినయ్, గర్ల్స్ కన్వీనర్ గా శ్రావణి,శ్రీజ,దీవెన,గీత మరియు 15 మందితో నూతన కమిటి ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు పల్లపు శివకుమార్, కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## "ఒకేషనల్ ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహించాలి'



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 02, ప్రజాపాలన : జిల్లాలో నేడు 3వ తేదీ నుండి జరిగి ఒకేషనల్ ప్రథమ సంవత్సరం పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా మాధ్యమిక విద్య అధికారి (డిఐఈఓ) శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జిల్లాలోని 8 ప్రయోగ పరీక్షల నిర్వాహకులకు "ఆన్ లైన్"( జూన్ మీటింగ్ ) ద్వారా పలు సూచనలు జారీ చేశారు. ఇంటర్మీడియట్ ఓల్డ్ నియమ నిబంధనల మేరకు జిల్లాలో ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు రికార్డులు, సిలబస్, ప్రశ్నాపత్ర నమూనాల గుర్తించి తగు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 8 కళాశాలలో 887 మంది విద్యార్థులకు ఈ పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు వెంటనే సంబంధిత ప్రిన్స్ పాళ్లను, అధ్యాపకులను సంప్రదించాలని తెలిపారు.

## క్రాప్ లోన్ కట్టాలి అంటూ రైతుల సేవింగ్ ఖాతాలు లాక్ చేస్తున్న బ్యాంక్ అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 2ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం అరుట్ల గ్రామంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ బ్యాంక్ లో రైతుల క్రాప్ రుణాల విషయంలో బ్యాంక్ లో తీసుకున్న క్రాఫ్ రుణలు కట్టాలి తప్పకుండ లేక పోతే రినివల్ చేసుకోవాలని బ్యాంక్ అధికారులు రైతులను నాన ఇబ్బందులకు గురి చేస్తూ రైతుల సేవింగ్ ఖాతాలనుండి డబ్బులు తీసు కోకుండా లాక్ చేయటంతో రైతులు నాన ఆందోళన చెందుతున్నారు అత్యవసర పనులకు డబ్బులు తీసుకోవాలి అన్న ఎవరికైనా వేయాలి అన్న ఇప్పుడు పూర్తిగా ఆన్ లైన్ ద్వారా డబ్బులు డ్రా చేసుకుంటున్నారు బ్యాంక్ అధికారులు క్రాప్ లోన్ ఉన్న రైతుల సేవింగ్ ఖాతాలు లాక్ చేయటంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ విషయం పై బ్యాంక్ అధికారులను సంప్రదిస్తే అంత పై నుండే లాక్ చేస్తున్నారు అని డొంక తిరుగుడు సమాధానం చెపుతున్నారు ఈ సందర్భంగా మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష లోపు రుణాలు మపి చేస్తాం అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పలు మార్లు మీడియాలో ప్రకటన చేసిన ముఖ్యమంత్రి గారి మాటలు పట్టించు కోకుండా బ్యాంక్ లో తీసుకున్న అప్పు కట్టాలి లేక పోతే రినవల్ చేసు కోవాలి అని బ్యాంక్ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ రైతులకు అవసరాలకు వేరే రుణాలు కానీ ఇతర ఎక్కడి డబ్బులు వచ్చిన రైతులు డబ్బులు డ్రా చేసు కోకుండా సేవింగ్ ఖాతాలు సైతం లాక్ చేసిన బ్యాంక్ అధికారులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి లాక్ చేసిన రైతుల సేవింగ్ ఖాతాల లాక్ లు తొలగించాలి ముఖ్యమంత్రి కేసిర్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో రైతుల పక్షాన ఉద్యమిస్తాం అని హెచ్చరిస్తున్నాం .

## అయ్యప్ప స్వామి భజనలతో మారుమోగిన శివరామ్ నగర్ కాలనీ





వికారాబాద్ బ్యూరో 02 డిసెంబర్ ప్రజాపాలన : వికారాబాద్ పట్టణంలోని శివ రామ్ నగర్ కాలనీలో ఇడ్లీ రమేష్ స్వామి ఇంటి దగ్గర అయ్యప్ప స్వామి18 మెట్ల పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహించారు. 18 మెట్ల పై జ్యోతులు వెలిగించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న గురు స్వాములకు రమేష్ స్వామి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నర్సింలు గౌడ్, యాదయ్య, రమణ, కృష్ణ, గంగారం ఓంకార్ స్వామి, భూపాల్ రెడ్డి, డొకోమో రవి, భూమయ్య, జొన్నల రవిశంకర్ లు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మహా పడిపూజ



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 2ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాయపోల్ గ్రామంలో వెంకట్ రెడ్డి గురు స్వామి 18 వ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ,చందర్ నాయర్ గురు స్వామి, ఈ కార్యక్రమంలో రాయపోల్ స్వాములు శ్రీనివాస్ రెడ్డి,మహేందర్ గౌడ్,నాయకులు మూర్తి జంగారెడ్డి. ఆర్కే ప్రవీణ్, ఎం ఎన్ ఆర్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,వివిధ గ్రామాల అయ్యప్ప స్వాములు,గ్రామ ప్రజలు,బంధు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాదిగ విద్యార్థి జాతీయ మహాసభ ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం కూరపాటి ప్రభాకర్ మాదిగ ....



ఎర్రుపాలెం డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండలం స్థానిక జూనియర్ కళాశాలలో చలో ఢిల్లీ కరపత్ర ఆవిష్కరణ. ఈ కార్యక్రమంలో కూరపాటి సునీల్ మాదిగ అధ్యక్షతన ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర మాదిగ పాల్గొని కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోరుకొండ ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ విద్యార్థి జాతీయ మహాసభ విజయవంతం చేయాలని వర్గీకరణ తోనే మాదిగల అభివృద్ధి సాధ్యమని, మాదిగలు అందరూ కలిసి ఉంటే వర్గీకరణ జరుగుతోందని ఈ ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 14న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమం లో మాదిగ విద్యార్థులు అందరూ భాగస్వాములు కావాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక జూనియర్ కళాశాల కమిటీ సభ్యులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బాలయ్య అఖండ సినిమా విజయోత్సవ వేడుకలు



మధిర డిసెంబర్ 2 ప్రజా పాలన ప్రతినిధి :ఈ రోజు విడుదల అయిన నందమూరి బాలకృష్ణ గారి అఖండ సినిమా విజయోత్సవ వేడుకలను మధిర పట్టణంలో వాసవి థియేటర్ నందు అభిమాన సంఘం నాయకులు, సోషల్ మీడియా మధిర అసెంబ్లీ ఇంచార్జ్ తాళ్ళూరి హరీష్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి టపాసుల కాల్చి ఘనంగా నిర్వహించారు... ఈ చిత్తారు నాగేశ్వరరావు ,కర్నాటి దుర్గ శ్రీనివాసరావు , రావూరి శ్రీనివాసరావు , కనుమూరి వెంకటేశ్వరరావు , గడ్డం రమేష్ ,కోమటిడి శ్రీనివాసరావు , ఆళ్ల నాగబాబు , మామిళ్లపల్లి కిషోర్ , పలువురు నాయకులు, బాలక్రిష్ణ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సినిమాస్కోప్

## సూపర్ స్టార్ డైరెక్షన్ ప్లాన్స్



బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన ప్రతి సినిమా వంద కోట్లు అంతకు మించి వసూళ్లు దక్కించుకుంటుంది. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఆయన సినిమాల కోసం అభిమానులు ఎప్పుడు ఎదురు చూస్తూనే ఉంటారు. నటుడిగా సుదీర్ఘ అనుభవం ఉన్న సల్మాన్ ఖాన్ త్వరలోనే దర్శకత్వం వహించే ఆలోచనల్లో ఉన్నట్లుగా చెప్పుకొచ్చాడు. చాలా మంది హీరోలు మరియు నటీ నటులు దర్శకత్వం చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెల్సిందే. అందుకే సల్మాన్ ఖాన్ దర్శకత్వం చేస్తే చూడాలని అభిమానులు కోరుకుంటున్నారు. సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్న సినిమాలు భారీ బజ్ ను కలిగి ఉంటాయి. ఒక వేళ ఆయన దర్శకత్వంలో సినిమా చేసినా ఏమాత్రం బజ్ తగ్గకుండా అదే రేంజ్ లో అభిమానుల మెప్పు ను దక్కించుకుంటాయనే నమ్మకంను అంతా వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మీడియాతో మాట్లాడిన సల్మాన్ ఖాన్ డైరెక్టర్ గా సినిమాలు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లుగా చెప్పుకొచ్చాడు. చాలా సంవత్సరాలుగా సినిమాల కథలు రాస్తున్నాను. ఎన్నో స్టోరీ లైన్స్ ఉన్నాయి. వాటిలో నుండి కొన్నింటిని తీసి సినిమాను తీస్తానంటూ ఆయన చెప్పుకొచ్చాడు. అయితే దర్శకుడిగా మారేందుకు ఇంకా ఎంత కాలం తీసుకునేది మాత్రం చెప్పలేదు. హీరోగా సినిమాల్లో నటించడం మానేసిన తర్వాత లేదంటే హీరోగా చేస్తూనే సల్లూ భాయ్ డైరెక్షన్ చేస్తాడేమో చూడాలి. హీరోగా స్టార్ గా దూసుకు పోతున్న సమయంలో దర్శకత్వం చేయడం అంటే కాస్త సాహస నిర్ణయం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సల్మాన్ ఖాన్ దర్శకత్వం ప్లానింగ్స్ విషయమై మరింత స్పష్టత రావాల్సి ఉంది. దర్శకత్వం చేయడం పక్కా కాని.. ఎప్పుడు.. ఎవరితో అనే విషయంలో మాత్రం కాస్త క్లారిటీ రావాల్సి ఉంది. బాలీవుడ్ తో పాటు దేశ వ్యాప్తంగా అభిమానులను దక్కించుకున్న సల్మాన్ ఖాన్ ఒక వేళ దర్శకత్వం చేస్తే ఆయన మొదటి సినిమా ఖచ్చితంగా దేశ వ్యాప్తంగా భారీ క్రేజ్ ను దక్కించుకునే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. ప్రస్తుతం సల్మాన్ ఖాన్ టైగర్ 3 సినిమాను చేస్తున్నాడు. ఇటీవలే తన బావ నటించిన అంతిమ్ సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. టైగర్ 3 సినిమాపై కూడా అంచనాలు ఆకాశమే హద్దు అన్నట్లుగా అంచనాలు ఉన్నాయి. ఒక వైపు హీరోగా నటిస్తూ మరో వైపు బిగ్ బాస్ కు హోస్ట్ గా చేస్తూ నిర్మాతగా ఇంకా పలు రంగాల్లో ఉన్న సల్మాన్ త్వరలోనే దర్శకుడిగా మారబోతున్న నేపథ్యంలో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఆచార్య" గ్రాండ్ ఈవెంట్ గెస్ట్ పై ఆసక్తికర బజ్..!

మెగాస్టార్ చిరంజీవి మరియు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ లతో బ్లాక్ బస్టర్ దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన మెగా మల్టీ స్టారర్ చిత్రం "ఆచార్య". భారీ అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రం నుంచి రీసెంట్ గా వచ్చిన సిద్ధ టీజర్ కి కూడా భాయీ రెస్పాన్స్ కూడా వచ్చింది. మరి ఇదిలా ఉండగా ఈ సినిమా నుంచి రానున్న రోజుల్లో రాబోయే ట్రీట్స్ కోసం పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతానికి అయితే ఈ సినిమా గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి హాజరయ్యే గెస్ట్ పైనే టాక్ మొదలయింది. మరి దీని ప్రకారం ఈ బిగ్గెస్ట్ ఈవెంట్ కి యంగ్ టైగర్ ఎన్టీఆర్ హాజరు అవుతాడట. ఇదే టాక్ ఇప్పుడు వైరల్ అవుతుంది. మరి ఇందులో ఎంత వరకు నిజముందో కానీ నిజం కాదు అని చెప్పడానికి ఆస్కారం అయితే ఎక్కడా లేదు. చరణ్ మరియు తారక్ లకి మంచి బాండింగ్ ఆల్రెడీ ఉంది. పైగా ఈ సినిమా తర్వాత కొరటాల ఎన్టీఆర్ తోనే సినిమా చేయనున్నాడు. సో తారక్ వచ్చినా ఆశ్చర్యం లేదని చెప్పొచ్చు. మరి వస్తాడా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి.

## బ్రేకప్ లేదని ప్రూవ్ చేసిన పీసీ-నిక్ జంట!

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా-నిక్ జోనాస్ మధ్య మనస్పర్ధలు తలెత్తాయని..ఆ కారణంగా వివాహ బంధానికి గుడ్ బై చెప్పేస్తున్నట్లు ఇటీవల సోషల్ మీడియాలో జోరుగా వైరల్ అయిన సంగతి తెలిసిందే. మూడేళ్ల ధాంపత్య బంధానికి స్వస్తి చెబుతున్నట్లు బాలీవుడ్ మీడియా సైతం వేడెక్కించింది. తాజాగా అవన్నీ గాలి వార్తలని... తమ వైవాహికం జీవితం ఎంతో సంతోషంగా సాగిపోతుందని ఈ జంట ప్రూవ్ చేసింది. లండన్ వేదికగా ఇద్దరు మూడవ పెళ్లి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దానికి సంబంధించిన ఓ వడియోని నిక్ ఇన్ స్టాలో అభిమానులకు షేర్ చేసాడు. ఫర్ ఎవర్ అని పెద్ద




అక్షరాలతో ఓ డిజైన్ ఇందులో ఉంది. అలాగే క్యాండిలైట్ డేట్ ని ఆస్వాదిస్తున్నట్లు రివీల్ చేసారు. టేబుల్ పై పెద్ద కేక్ దానిపై.. క్యాండిల్స్ అమర్చి మ్యారేజ్ డేట్ గుర్తు చేసుకుని సెలబ్రేట్ చేసుకున్నారు. పెళ్లి రోజు కావడంతో గదిని పూలతో అందంగా అలంకరించారు. నిక్ కెమెరా ని పీసీ వైపుగా తిప్పిన అనంతరం ఆమె చిరు నవ్వుతో హాయ్ చెప్పింది. ఇందులో పీసీ స్లీవ్ లెస్ ఒంటె టర్టిల్ నెక్ స్వెటర్ ధరించింది ఎడమ చేతికి వైట్ బ్రాస్ లెట్ ధరించింది. బ్యాక్ గ్రౌండ్ లో వినసొంపైన సంగీతం ఆకట్టుకున్నాయి. నిక్ ఈ వీడియో అప్ లోడ్ చేసి హార్ట్ ఎమోజీతో పాటు 3 ఇయర్స్ అని క్యాప్షన్ ఇచ్చాడు. ఇక పీసీ ఫౌండ్ యు మ్యారేజ్ అనే పదాలతో రాసిన గ్రీన్ కార్డుని షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో ఇన్ స్టాలో వైరల్ గా మారింది. పీసీ-నిక్ ల వివాహం జోద్ పూర్ లోని ఉమైద్ భవనంలో జరిగిన సంగతి తెలిసిందే. కుటుంబ సభ్యులు..అతికొద్ది మంది బాలీవుడ్ సెలబ్రిటీలు మాత్రమే ఈ పెళ్లికి హాజరయ్యారు. పెళ్లికి భారీగానే ఈ జంట ఖర్చు చేసింది. విక్కీ కౌశల్-కత్రినా కైఫ్ కూడా ఈ నెలలోనే వివాహం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఏ సెలబ్రిటీ పెళ్లికి ఎంత ఖర్చు అయింది? అన్న అంశం కూడా తెరపైకి వస్తుంది.

## ఎన్టీఆర్ పై ఎల్లలులేని అభిమానం అంటే ఇదే!

తెలుగు సినిమా చరిత్రను గురించి రాయాలనుకుంటే అందులో ఎక్కువ పేజీలు ఎన్టీ రామారావువే ఉంటాయి. ఆయన పేరును ప్రస్తావించకుండా తెలుగు సినిమా చరిత్రను గురించి చెప్పుకోవడం అసాధ్యమే అవుతుంది. పల్లె ప్రజలకు రామాయణ .. భారత .. భాగవత విషయాల పట్ల ఒక అవగాహన కలగడానికి కారణం ఎన్టీఆర్ అని చెప్పవచ్చు. ఆయన పౌరాణిక చిత్రాల ప్రభావం వాళ్లపై అంతగా ఉంది. శ్రీరాముడు .. శ్రీకృష్ణుడు ఎలా ఉంటారనేది ఎవరికీ తెలియదు. కానీ వాళ్ల పేర్లను ప్రస్తావించినప్పుడు ఎన్టీఆర్ రూపమే కళ్లముందు కదలాడుతుంది. అందువల్లనే ఎన్టీఆర్ ను అభిమానులు ఇప్పటికీ మరిచిపోలేకపోతున్నారు. తమ మనసులో ఆయనకి గల స్థానాన్ని ఎంతమాత్రం తగ్గకుండా చూసుకుంటున్నారు. తెలుగు తెర దేవుడిగా ఎన్టీఆర్ ను ఆరాధించే అభిమానులు ఆయన పట్ల తమకి గల అభిమానాన్ని అనేక రకాలుగా చాటుకుంటూ ఉంటారు. అలా ఒక అభిమాని తన ఇంటికి 'తారకరామ నిలయం' అనే పేరు పెట్టుకోవడమే కాకుండా తన ఇంటిని 'నటరత్న కళా మ్యూజియం'గా మార్చేశారు. ఆ వీరాభిమాని పేరు పుచ్చకాయల చంద్రమౌళి. కాకినాడలోని గంగరాజు నగర్ ఆయన నివాసం. మూడు అంతస్తులుగా ఉన్న తన భవనంలో ఆయన మూడవ అంతస్తును ఎన్టీఆర్ మ్యూజియం కోసం కేటాయించారు. అక్కడ ప్రధానమైన ఆకర్షణగా ఆయన శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న 7 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సాంఘిక .. చారిత్రక .. పౌరాణిక .. జానపద సినిమాలలో ఎన్టీఆర్ వేషధారణకి సంబంధించిన అనేక పోస్టర్లు .. చిత్రపటాలు .. ఆయన జీవితచరిత్రకి సంబంధించిన పుస్తకాలు ఈ మ్యూజియంలో కనిపిస్తున్నాయి. ఎన్టీఆర్ జయంతి – వర్ధంతి సందర్భాలలో ఈ మ్యూజియం ఆయన అభిమానులతో కిటకిటలాడుతూ ఉంటుందట. ప్రస్తుతం ఆయన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. చంద్రమౌళి మాట్లాడుతూ .. "చిన్నప్పుడు మా అమ్మానాన్నలు ఎన్టీ రామారావుగారి




పౌరాణిక సినిమాలకు మాత్రమే మమ్మల్ని పంపించేవారు. రాజమండ్రి అశోక థియేటర్లో అన్నగారి సినిమాలు ఎక్కువగా వేసేవారు. నేను అక్కడే ఆయన సినిమాలను చూసేవాడిని. వినోదం .. సందేశం .. దేశభక్తి .. దైవభక్తితో కూడిన ఎన్టీఆర్ సినిమాలు ఆయన పట్ల నాకు గల అభిమానాన్ని పెంచుతూ వెళ్లాయి. పాత్రల పరంగా అప్పట్లోనే ఆయన ఎన్నో ప్రయోగాలు చేశారు. ఆయన సినిమా విడుదలైతే అభిమానులకు అది ఒక బ్రహ్మోత్సవం అన్నట్టుగా ఉండేది. ఆ అభిమానమే ఆయన మ్యూజియం ఏర్పాటు చేయాలనే ఆలోచన కలిగించింది" అని చెప్పుకొచ్చారు.

## అఖండని అందుకే ప్రమోట్ చేయలేదా?




సినిమాలకిప్పుడు ప్రమోషన్ అనేది అత్యంత కీలకంగా మారిన సంగతి తెలిసిందే. ఎంత పెద్ద స్టార్ అయినా సరే మీడియా ముందుకొచ్చి ప్రమోట్ చేయాల్సిందే. ఆ దిశగానే చాలా మంది హీరోలు ముందుకు సాగుతున్నారు. దొరికిన ఏ మీడియాని విడిచిపెట్టడం లేదు. కాసేపు మెయిన్ స్ట్రీమ్ మీడియాని పక్కనబెడితే సోషల్ మీడియాలో మాత్రం కచ్చితంగా గట్టి ప్రచారమే నిర్వహించాలి. కానీ నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన అఖండ విషయంలో మాత్రం అది ఎక్కడా కనిపించలేదు. మెయిన్ స్ట్రీమ్ మీడియా నుంచి సోషల్ మీడియా వరకూ పెద్దగా ప్రచారం చేయలేదని తెలుస్తోంది. ఇప్పటివరకూ ప్రతీ సినిమా రిలీజ్ విషయంలో బాలయ్య ప్రచారం లో చురుగ్గానే పాల్గొనేవారు. అలాగే దర్శకుడు బోయపాటి శ్రీను కూడా అంతే ఉత్సాహం చూపించే వారు. కానీ అఖండ విషయంలో అంతా రివర్స్ లో కనిపిస్తుంది. కేవలం ప్రీరిలీజ్ ఈవెంట్ మినహా ఇంకెక్కడా సినిమాని ప్రమోట్ చేయలేదు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్...హీరోయిన్ ప్రగ్యాజైశ్వాల్ సినిమా ప్రచారాన్ని కాస్తాకూస్తో నెత్తిన వేసుకున్నారు. మరెందుకు ఇలా జరుగుతుందంటే? ఆసక్తికర సంగతులే బయటకు వస్తున్నాయి. ఏపీలో ఇటీవలే టిక్కెట్ ధరలపైవో రిలీజ్ అయిన సంగతి తెలసిందే. అలాగే తెలంగాణలోనూ టిక్కెట్ ధరలు ప్రభుత్వం తగ్గించినా..హైకోర్టు పెంచుకోమని ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ బాలయ్య ..బోయపాటి ప్రచారంలో పాల్గొంటే ఈ సమస్యల గురించి మాట్లాడాల్సి ఉంటుంది. బాలకృష్ణ హిందుపురం ఎమ్మెల్యే గా కూడా ఉన్నారు కాబట్టి ..అదీ ప్రతిపక్ష పార్టీ కాబట్టి కచ్చితంగా మాట్లాడాలి. ఇప్పటికే పరిశ్రమ తరుపును పవన్ కల్యాణ్.. చిరంజీవి..సురేష్ బాబు సహా కొంత మంది పెద్దలు స్పందించారు. కానీ బాలయ్య మాత్రం తూతూ మంత్రంగానే స్పందించారు. వకీల్ సాబ్ ఘటనలు పునరావృతం అవుతాయనే ఆయన అలా చేశారా? అన్నది కూడా ఇక్కడ ఒక సందేహం. %--%ఆహా 2.0%--% అన్ స్టాపబుల్ షోకి బాలయ్య హోస్ట్ గా వ్యవహరిస్తోన్న అఖండ గురించి మాత్రం ఎక్కడా మాట్లాడకపోవడం గమనార్హం.

## రాజమౌళితో అలా.. శంకర్ తో ఇలా..



ఒకేసారి ఇద్దరు ఇండియా లెవల్ టాప్ డైరెక్టర్లతో పని చేస్తే ఇదే కన్ఫ్యూజన్. స్టార్ హీరో రామ్ చరణ్ కి ఇలాంటి కన్ఫ్యూజన్ ఎదురవుతోంది. ఓవైపు ఆర్.ఆర్.ఆర్ రిలీజ్ ప్రమోషన్స్ లో పాల్గొంటూనే శంకర్ తో ఆర్.సి 15 గురించి అదీ కాంగానే మాట్లాడేస్తున్నారని అర్థమవుతోంది. నిజానికి ఆర్.సి 15 గురించి దాచాలన్నా దాచలేకపోతున్నాడు. ప్రతిదీ ఓపెనైపోతున్నాడు. ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో రాజకీయ డ్రామా అయిన %=జ%15 చిత్రీకరణలో చరణ్ బిజీగా ఉన్నారు. అలాగే – ఆచార్య విడుదల కోసం కూడా ఎదురుచూస్తున్నాడు. ఇవి వరుసగా జనవరి 7 .. ఫిబ్రవరి 4 న విడుదల కానున్నాయి. %===% గురించి చరణ్ మాట్లాడుతూ.. ఈ చిత్రంలో తన పాత్ర మూడు విభిన్న షేడ్స్ కలిగి ఉంటుందని అవన్నీ వేటికవే ప్రత్యేకంగా ఉంటాయి అనితెలిపారు. రాజమౌళితో కలిసి పనిచేయడం ఒక కల లాంటిది. ఆయనతో కలిసి పనిచేసేటప్పుడు నేను చాలా నేర్చుకుంటాను నటుడిగా అభివృద్ధి చెందుతాను అని చరణ్ అన్నారు. 15 గురించి ప్రస్థావిస్తూ.. ఇది పొలిటికల్ డ్రామా అని శంకర్ తో కలిసి పనిచేసే ప్రతి క్షణాన్ని తాను పూర్తిగా ఎంజాయ్ చేస్తున్నానని చరణ్ చెప్పాడు. ఫిబ్రవరి 2023లో ఈ చిత్రం థియేట్రికల్ గా విడుదల కాబోతోందని చరణ్ ధృవీకరించారు. రాజమౌళితో అలా శంకర్ తో ఇలా అనిపించేలా ఒకరితో ఎక్కువ నేర్చుకునేందుకు ఆస్కారం ఉందన్న చరణ్ మరొకరితో సెట్స్ లో ఎంతో వినోదాత్మకంగా ఉందని అన్నారు. నాన్నగారి (చిరంజీవి)తో కలిసి పనిచేయడం అనే కల ఆచార్యతో నిజమైంది. మేకప్ వేసుకుని కారవాన్ లోంచి అడుగు పెట్టాక మారిన మనిషిగా అవుతాను. నా పాత్రకు 40 నిమిషాల స్క్రీన్ టైమ్ ఉంటుంది. ఇది సెకండాఫ్ మొత్తం ఉంటుంది అని చరణ్ తెలిపారు. మీడియాతో చాటింగ్ లో చరణ్ ఇప్పటి నుండి ఈ పదేళ్లలో సిగ్గుతో తలదించుకునే చిత్రాలను చేయనని అన్నారు. నటుడిగా నన్ను సవాలు చేసుకోవాలనుకుంటున్నాను. నేను తరువాత షేమ్ అనిపించే సినిమాలు .. పాత్రలు చేయను అని తన ఆలోచనను తెలిపారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989